రామ్‌రాజ్ కాటన్
పంచెలు • చొక్కాలు • బనియన్లు

సంపుటి 5 • సంచిక 10 • జనవరి 2023 • వెల: ₹18/-

# తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు

## ఉన్నతి

ప్రత్యేక సంచిక




ఆంగ్ల నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు!



ఐశ్వర్యము
దైవత్వము
మంగళప్రదము
ఈ మూడింటి సంగమం
RAMRAJ
పట్టుపంచెలు • చొక్కాలు
Purity & Positivity
SILK MARK INDIA
Your Assurance of Pure Silk
RAMRAJ
lagnaa
PURE SILK DHOTIS | SHIRTS
RAMRAJ
MUHURTH
SILK DHOTIS | SHIRTS
www.ramrajcotton.in
Available at Ramraj Cotton Showrooms and All Leading Textile Shops | shop online @ www.ramrajcotton.in

**రామ్‌రాజ్ కాటన్**
పంచెలు • చొక్కాలు • బనియన్లు

ఉన్నతమైన భావనలతో బంధాలను
కీర్తిస్తూ సంతోషానందాలతో,
విజయవంతంగా జీవితంలో అభివృద్ధి
చెందేందుకు దారి చూపించే

# ఉన్నతి
## ప్రత్యేక సంచిక

అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని
మీకు అందిస్తున్నందుకు
గౌరవప్రదంగా భావిస్తున్నాము.



**ఆంగ్ల
నూతన సంవత్సరం
మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు!**

# గౌరవనీయులకు...

## నమస్కారం.

'ఏది ఉన్నతమైన జీవితం?' అనే ప్రశ్నకు, తాము జీవించిన జీవనశైలిని అనుసరించి పలువురు జవాబులు చెబుతుంటారు. డోనాల్డ్ బ్రాడ్‌మేన్ క్రికెట్ ఆడటాన్ని మానేసి 70 యేళ్ళు గడిచిపోయాయి. నేటికీ క్రికెట్‌ను గురించి మాట్లాడితే, ఆయన గురించిన ప్రస్తావన ఖచ్చితంగా ఉంటుంది. భారతీయుడైన ధ్యాన్‌చంద్ హాకీ క్రీడ నుంచి విరామం తీసుకుని 65 యేళ్ళు దాటిపోయాయి. ప్రపంచస్థాయిలో హాకీ క్రీడకు సంబంధించి గొప్ప క్రీడాకారునిగా ఆయన గుర్తించబడుతున్నాడు. విదేశాలలో కూడ ఆయన విగ్రహాలను ప్రతిష్ఠించడం జరిగింది. కాలిబంతాట నుంచి విరమణ తీసుకున్న పీలేను, నేటికి కాలిబంతాట దేవునిగా ఎంతోమంది కీర్తిస్తుంటారు.

వీరికి పిదప వందల సంఖ్యలో క్రీడాకారులు వచ్చారు. అయినప్పటికీ, నేటికీ వారి యొక్క పేరులే ఎందుకు స్మరించబడుతున్నాయి? ఆ యా క్రీడలను ఏవిధంగా ఆడాలనే విషయంలో వీళ్ళందరూ ఓ కొలబద్దను పెట్టుకున్నారు. ఆ తదనంతరం వచ్చిన వాళ్లు ఆ యా కొలబద్దలతో కొలవబడుతున్నారు తప్ప, వారిలో ఏ ఒక్కరూ కొలబద్దను రూపొందించుకునేందుకు కుదరడం లేదు.

నోబెల్ బహుమతిని స్వీకరించిన ఓ శాస్త్రవేత్త ఉన్నతమైన వ్యక్తి. ఆస్కార్ బిరుదును పొందిన ఒక నటుడు ఉన్నతమైన వ్యక్తి. ప్రపంచంలో టాప్ 10 ధనవంతుల పట్టికలో పేరు నమోదైన వ్యాపారవేత్త ఉన్నతమైన వ్యక్తి. ఈవిధంగా ఉన్నతిని చేరుకోవడమే ఉన్నతి కాదు. ఒకరు, తను కోరుకున్న జీవితాన్ని, కోరుకున్న విధంగా జీవించడమనేదే ఓ పెద్ద సాధనగా భావించబడుతోంది. మీరు ఏ రంగంలో ఉన్నప్పటికీ, 'ఇతనిలాగ కుదురుతుందా?' అని ఇతరులు పొగిడేవిధంగా మీ యొక్క ప్రతిభను చూపించండి. అదే ఉన్నతి.

అత్యున్నతమైన పలు విషయాలు చాలా సాధారణంగానే మొదలవుతున్నాయి. అయితే, అవి సాధారణంగా ముగియడం లేదు కనుక, ఉన్నతిని పొందుతున్నాయి. ఒక మహానది కూడ అది మొదలయ్యే ప్రాంతంలో ఓ చిన్న జలధారలాగానే ఉంటుంటుంది. అయితే, అది మెల్లమెల్లగా పెద్దదై, సముద్రంలో కలిసే చోట విశాలంగా ఉంటుంటుంది. మార్గమధ్యంలో పొలాలను సస్యశ్యామలం చేసి, ప్రజలకు జీవనాధారాన్ని కల్పిస్తున్నాయి. ఆవిధంగా మహానదులు ఉన్నతిని పొందుతున్నాయి.

ఇతరులకు లభించే కీర్తిప్రతిష్టలు, పొగడ్తలు, డబ్బు, అంగీకారం మొదలైనవాటిని చూసి, 'ఈవిధంగా మనకు ఏమీ లభించడం లేదే!'అని వేదనపడుతుండే పలువురు, 'ఏవిధంగా వాళ్ళు సాధనలను చేశారు?'అనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నించడం లేదు. ఉన్నతమైన పనులను చేస్తుండేవారికే అత్యున్నత శిఖరాలు అందుతున్నాయి. ఆ ఉన్నతమైన పనులను చూడకుండా, వాటి ఫలితాలను మాత్రమే చూస్తూ ఏమరుపాటును చెందడం తగదు.

భారతదేశంపై దండెత్తడానికి వస్తున్నాడు అలెగ్జాండర్. 'ప్రపంచాన్ని జయిస్తోన్న అలెగ్జాండర్ వస్తున్నారు'అంటూ ఆయన సైనికులు దండోరా వేస్తూ ముందుకెళ్ళారు. ఒక చెట్టు నీడన కూర్చున్న సన్యాసి, ఆ దండోరాని విని చిరునవ్వులను చిందించాడు. ఆ దృశ్యాన్ని అలెగ్జాండర్ చూశాడు. "మీకు, నా గురించి తెలియదనుకుంటాను. నేనే అలెగ్జాండర్‌ను. నన్ను హేళనగా చూసినవారు, ఆ మరుక్షణం ప్రాణాలతో ఉండరు'అంటూ కోపావేశంతో చెప్పాడు.

"ఏమిటి? నువ్వు అలెగ్జాండర్‌వా? నీలో మహోన్నతమైన విషయాన్ని నేను చూడలేకపోతున్నానే? నువ్వు చాలా నిరుపేదవానిగా నా కళ్ళకు కనబడుతున్నావే?"అని అన్నాడు సదరు సన్యాసి.

కోపంతో తన గుఱ్ఱంపైనుంచి క్రిందికి దూకిన అలెగ్జాండర్, "నీకేమైనా పిచ్చి పట్టిందా? నేను ఈ ప్రపంచాన్నే గెలిచినవాడిని" అని అన్నాడు.

"అయినా నువ్వు సాధారణమైన వ్యక్తిగానే కనబడుతున్నావు. కానీ, ఈ ప్రపంచాన్నే జయించానని చెబుతున్నావు. సరే, నిన్నొక ప్రశ్న అడుగుతాను. నీ సైన్యం నుంచి విడిపోయిన నువ్వు, ఒంటరిగా ఓ ఎడారిలో చిక్కుకుపోయావని అనుకుందాం. నీకు విపరీతమైన దాహముగా అనిపిస్తోంది. కంటికి కనిపించినంత దూరంలో పచ్చదనం, నీళ్ళు ఉన్నట్లుగా తెలియడం లేదు. ఒక చెంబు నీళ్ళు త్రాగకపోతే, ప్రాణం పోయేట్లుగా ఉంది. అప్పుడు ఒకతను నీకు ఒక చెంబు నీళ్ళను అందించేవిధంగా ఉంటే, నీ సామ్రాజ్యం నుంచి అతనికి ఏమి ఇస్తావు?"అని ప్రశ్నించాడు.

"నా రాజ్యంలో సగభాగాన్ని అతనికి ఇస్తాను"అని బదులు ఇచ్చాడు అలెగ్జాండర్.

"సరే, అతను ఒప్పుకోకుండా, నీళ్ళను ఇవ్వడానికి అంగీకరించకపోతే?"

"అటువంటి దారుణమైన పరిస్థితులలో నా మొత్తం సామ్రాజ్యాన్ని ఇచ్చేస్తాను. దానికంటే నాకు ప్రాణం ముఖ్యం కదా?"

సన్యాసి నవ్వుతూ చెప్పాడు, "నీ సామ్రాజ్యమంతా ఒక చెంబు



నీటి విలువను మాత్రమే కలిగివుంది. దీనిని గెలిచి మహావీరుడు అలెగ్జాండర్ అని చెప్పుకుంటున్నావు. ఒక మనిషి ఉన్నతిని పొందేది ఇటువంటి విజయాలతో కాదు.''

మరైతే, మనుషులకు ఏది ఉన్నతిని అందిస్తుంటుంది? ఒకరు తన చేతల ద్వారా, ప్రవర్తన ద్వారా, ఉన్నతిని పొందుతుంటారు. ఒకరి దగ్గర కుప్పలుతెప్పలుగా డబ్బులు ఉన్నంతమాత్రాన, సదరు వ్యక్తి ఉన్నతిని అందుకోలేడు. ఆ డబ్బును అతను ఏవిధంగా సంపాయించాడు? దానితో ఈ సమాజానికి ఏమి చేస్తున్నాడనే విషయాన్ని అనుసరించే అతని యొక్క ఉన్నతి నిర్ణయించబడుతుంటుంది. ఒకరు అధికారంతో ఉన్నందువలన ఉన్నతునిగా భావించడం జరుగదు. ఆ అధికారాన్ని చేజిక్కించుకున్న తరువాత, అతను ఎంతటి నిరాడంబరంగా ఉన్నాడనే విషయాన్ని అనుసరించే, తన అధికారబలంతో సామాన్యులకు ఎటువంటి సాయాలను చేస్తున్నాడనే విషయాన్ని అనుసరించి, ఆయన ఉన్నతమైన వ్యక్తిగా గుర్తించబడుతుంటాడు.

తనకు వసతిసౌకర్యాలతో కూడిన, సంతోషానందాలభరితమైన, విజయవంతమైన జీవితం కావాలని అందరూ ఆశ పడుతుంటారు. తనకంటూ జీవించడంలో తప్పులేదు. అయితే, 'మనకోసం'అంటూ ఇతరులను కూడ కలుపుకుని జీవించడమనేదే నిజమైన జీవితం. మన కుటుంబం, మన పిల్లలు, మన బంధువుల క్షేమాభివృద్ధి కోసం జీవించడం సంతోషాన్ని అందిస్తుంటుంది. సామాజిక క్షేమం కోసం, దేశాభివృద్ధి కోసం జీవించడమనేది మానసిక తృప్తి కలిగిస్తుంటుంది. సంతోషంకంటే మానసిక తృప్తి ఉన్నతమైనది.

'ఉన్నతి'అనేది మనం మాత్రమే ఎదగడం కాదు. మన చుట్టూవున్నవారు, మన సమాజం కూడ అభివృద్ధి చెందడమే ఉన్నతి. ఉన్నతమైన జీవితాన్ని జీవించేందుకు మార్గదర్శకంగా ఈ నెల 'తేటతెలుపు'భావనలు 'ఉన్నతి'ప్రత్యేక సంచికగా రూపుదిద్దబడింది.

మంచి ప్రయత్నాలకు ఆదరణ చూపిస్తోన్న గౌరవనీయులైన మా వాడకందారులకు, ప్రక్కబలంగా ఉంటున్న ఆత్మీయులైన చేనేత కార్మికులకు, గౌరవనీయులైన వస్త్రవ్యాపారులకు, దుకాణదారులకు, డీలర్లకు, మాతో కలగలసిపోయి అంకితభావంతో పనులనుచేస్తోన్నప్రియమైనఉద్యోగులకు,ఆత్మీయులైనపనివాళ్ళకు, 'తేటతెలుపు' పాఠకులకు...అందరికీ హార్దిక నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలతోపాటు సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేసుకుంటున్నాను. ఈ నూతన సంవత్సరములో మీ నూతన ప్రయత్నాలు సఫలమై, జీవితంలో మీరు మరింత ఉన్నతికి ఎదగాలని కోరుకుంటున్నాను.

**మీ క్షేమాన్ని కోరుకుంటూ,**

**కె.ఆర్. నాగరాజన్**

**వ్యవస్థాపకులు**

**రామ్‌రాజ్ కాటన్**

# ఉన్నతిని అందించే ఏడు రహస్యాలు!

రెండువేల సంవత్సరాలకు ముందు, ఈ ప్రపంచములోని పలు ప్రాంతాలను వందల సంఖ్యలో మహారాజులు పరిపాలించి స్వర్గస్థులైపోయారు. అయితే, అశోకచక్రవర్తి, అలెగ్జాండర్ వంటి కొంతమంది పేర్లు మాత్రమే చరిత్రపుటల్లో ముద్రితమయ్యాయి. ఇతరులను గురించిన వివరాలు కనుమరుగైపోయాయి. ఈవిధంగా ఏ రంగమైనప్పటికీ, ఆ యా రంగాలలో ఉన్నతస్థానానికి చేరుకున్న వారినే ఈ ప్రపంచం గుర్తుంచుకుంటోంది.

కోటానుకోట్ల ప్రజల్లో కొంతమంది మాత్రమే జీవితాలలో ఉన్నతిని సాధించగలరా? ఖచ్చితంగా కాదు. ఉన్నతమైన జీవితానికి సంబంధించిన అర్హతలు అందరిలో ఉన్నాయి. కొంతమంది పుట్టుకతోనే ఉన్నతిని అందుకుంటున్నారు. మరికొంతమంది నిరంతర కృషితో ఉన్నత శిఖరాలను అందుకుంటున్నారు. ఇంకొందరు చేస్తోన్న అపూర్వమైన సాధనల వలన 'ఉన్నతే' వారిని వెదుక్కుంటూ వస్తోంది.

ఈ ప్రపంచంలో జన్మించిన ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. అయితే, ఆ విషయాన్ని పలువురు గ్రహించడం లేదు. ఈ సమాజంలో వారి చుట్టూవున్నవారి యొక్క విమర్శలు, సదరు వ్యక్తులను బాధిస్తుంటాయి. ఫలితంగా తమ యొక్క ప్రతిభాపాటవాల పట్ల వారికి నమ్మకం ఏర్పడటం లేదు.

మీకు ఉన్నతిని అందించే ఏడు రహస్యాలను గురించి తెలుసుకోండి :

**1. సహజమైన ప్రతిభ :** మీకు ఏ పనిని అందించినప్పటికీ, దానిని సులభంగా, ఖచ్చితంగా చేయగలమని మీకు అనిపిస్తోందా? అందులో ఎటువంటి అడ్డంకులు ఎదురైనప్పటికీ, వాటిని దాటుకుని రాగలరా? అలాగైతే, మీరు 100 శాతం సహజమైన ప్రతిభాపాటవాలను కలిగివున్నారని అర్థం. జీవితంలో దేనిని సాధించడానికైనా



ఇది అత్యంతావశ్యకం. 'జీవితంలో విజయాన్ని అందుకుని, ఉన్నతిని పొందేందుకు కావలసిన ప్రధాన విషయం ఇదే' అని చెబుతున్నాడు అమెజాన్ వ్యవస్థాపకులు జెఫ్ బెజోస్. ప్రపంచంలోని అత్యంత ధనవంతులలో ఒకరైన ఆయన, తనలో ఈ ప్రతిభ ఉన్నదని నమ్ముతున్నాడు. అదే ప్రతిభ మీలోనూ ఉన్నట్లయితే, ఖచ్చితంగా మీరు ఉన్నతిని అందుకుంటారు.

**2. పరిష్కారాన్ని వెదికే ప్రతిభ :** సహజమైన ప్రతిభ లాగానే, సమస్యలకు తగిన పరిష్కారాలను వెదికే ప్రతిభ కూడ అత్యంతావశ్యకం. ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం అంటూ అన్నింటికీ ఇది అవసరమవుతుంటుంది. ఒక కార్యాలయంలో వందమంది చేస్తోన్న అదే పనిని మీరు కూడ చేస్తున్నారు. ఇతరులు స్తబ్దంగా నిలబడిపోయినచోట, మీరు సూచించిన పరిష్కారం వలన ముందుకు సాగుతున్నట్లయితే, సహజంగానే మీరు ఉన్నతిని అందుకోగలరు. ఒక పరిశ్రమను నిర్వహిస్తున్నప్పుడు కూడ, అప్పుడప్పుడు ఎదురవుతుండే సమస్యలకు త్వరితగతిన పరిష్కారాలను వెదుకగల ప్రతిభ మీలో ఉండాలి. వ్యాపారంలో ఏదో ఒక కొత్త ప్రయత్నాన్ని చేస్తున్నారనుకుంటే, అందులోని సాధకబాధకాలను అంచనా వేయాలి. అందులో ఎటువంటి సమస్యలు ఎదురవుతాయనే విషయాలను గ్రహించి, అందులో ఎక్కడెక్కడ సమస్యలు ఎదురవుతాయనే విషయాన్ని గణించి, అందుకు తగిన పరిష్కారాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలి. పరిష్కారాలను వెదికే మీలోని ప్రతిభాపాటవాలు, మీ జీవితంలో అన్ని దశలలో ప్రక్కబలంగా ఉంటుంటాయి.

**3. లక్ష్యాన్ని చేరుకునే కృతనిశ్చయం :** కోరుకున్నది లభించనప్పుడు, లభించినదానితో తృప్తిపడుతుంటారు పలువురు. మీరు ఆవిధంగా ఉండిపోకుండా, 'నా లక్ష్యం ఇదే. దానిని నేను ఖచ్చితంగా సాధించగలను. మధ్యలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమించి ముందుకు సాగుతాను' అనే కృతనిశ్చయంతో ముందుకు సాగే వ్యక్తి మీరైతే, మీ యొక్క అభివృద్ధిని ఎటువంటి శక్తి అడ్డుకోలేదు. లక్ష్యాన్ని చేరుకోవాలనే కృతనిశ్చయమే, ఉన్నతిని అందుకునేందుకు కావలసిన ప్రధాన విషయం.

**4. వెనక్కి తగ్గని నిరంతర ప్రయత్నం :** 'విజయం ఒక్కసారే మీ తలుపును తడుతుంది' అంటూ సాధారణమైన వ్యక్తులు చెబుతుంటారు. అయితే, సాధకులు ఏం చేస్తుంటారో తెలుసా? విజయం యొక్క తలుపులను తట్టుతుంటారు. ఆ తలుపులు తెరుచుకునేంతవరకు తట్టుతూనే వుంటారు. ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు నిరంతర ప్రయత్నం తప్పనిసరి. ఎండో, వానో, తుఫానో, ఎన్నిసార్లు కిందపడినప్పటికీ, మరలా పైకి లేచి ముందుకు సాగుతూనేవుంటారు. వారే ఉన్నత శిఖరాలను చేరుకుంటుంటారు. నిరాదరణ, అపజయాలు, విమర్శలు వంటివి కూడ వారి పురోగతిని అడ్డుకోలేవు. దృఢనిశ్చయంతో, నిరంతర ప్రయత్నాలను చేస్తుండేవారికి తగినంత శక్తిని వారి యొక్క మనస్సే అందిస్తుంటుంది. నిరంతర ప్రయత్నాలతో ఉన్నతిని అందుకునేంత వరకు వారు విశ్రమించరన్నది నిజం.

**5. సంకోచించకుండా లేకుండా ప్రశ్నించడం :** ఉన్నత శిఖరాలను చేరుకోవాలనుకునేవారు, తప్పకుండా తమ యొక్క ప్రతిభాపాటవాలను పెంచుకోవాలి. అందుకు తగిన కృషిని మొదలుపెట్టాలి. తనను తాను మెరుగుపరుచుకోవాలనుకునేవారు, ఎటువంటి సంకోచం లేకుండా ప్రశ్నించాలి. ఆ యా ప్రశ్నలే పలు తలుపులను తెరుస్తుంటాయి. 'ఇదే చాలు' అనుకుంటూ భద్రతావలయంలో తృప్తిగా నిలిచిపోతుండేవారిని, సంకోచం లేని ప్రశ్నలే ఆ స్థాయికి తీసుకెళుతుంటాయి. కాబట్టి భద్రతావలయం నుంచి సాధ్యమైనంత త్వరగా బయటపడి ఉన్నత శిఖరాలవైపుకు మీ యొక్క పయనాన్ని ప్రారంభించాల్సి వుంటుంది.

**6. అపజయాలతో వెనక్కి తగ్గని మనస్సు :** విజయవంతమైన వ్యక్తులు అపజయాలను ఎదుర్కోవడం లేదు. అంటే, వారు అపజయాలను, అపజయాలుగా భావించడం లేదు. వాటిని నేర్చుకునేందుకైన అనుభవపాఠాలుగా భావిస్తుంటారు. వాటి వలన ఎదురయ్యే నష్టాలను కూడ అంతగా పట్టించుకోవడం జరుగదు. దానిని కొత్త పాఠానికి చెల్లించే రుసుముగా భావిస్తుంటారు. ఆ అపజయాలతో వెనక్కి తగ్గకుండా, తమ కలలు, లక్ష్యాల దిశగా ముందుకు సాగుతుంటారు. ఆవిధంగా ముందుకు సాగుతుండేవారిని ఎటువంటి అడ్డంకులు నిలుపలేవన్నది నిజం.

**7. మార్పు పట్ల నమ్మకం :** 'ఈ ప్రపంచంలో దేనిని మార్చేందుకు కుదరదు. ఎవ్వరినీ మార్చలేము' అని పలువురు నమ్ముతుంటారు. ఆ నమ్మకాన్ని పట్టుకుని వ్రేలాడుతుండే వీరు, విధిపై నిందారోపణ చేస్తుంటారు. 'అన్నీ విధి ప్రకారమే జరుగుతుంటాయి. దానిని అడ్డుకునేందుకు కుదరదు' అంటూ మౌనంగా ఉండిపోతుంటారు. తమ జీవితంలో ఎదురవుతోన్న కష్టనష్టాలకు, విధిని మాత్రమే కారణకర్తగా చూపిస్తూ, ఊరకనే ఉండిపోతుంటారు. ఒకరి యొక్క అభివృద్ధిని ధ్వంసం చేసేందుకు దీనికంటే వేరొక విషయం అక్కర్లేదు. 'మన జీవితాన్ని మార్చుకోవడమనేది, మన చేతుల్లోనే ఉంది' అనే విషయాన్ని గ్రహించినవారు, ఇతరుల జీవితాలలో కూడ మహత్తరమైన మార్పులను ఏర్పరుస్తుంటారు. వారే అత్యున్నతమైన జీవితాన్ని జీవిస్తుంటారు. ●



# మహోన్నత మానవీయులు!



జోనాస్ ఎడ్వర్డ్ సాల్క్

తన తెలివితేటలను ఉపయోగించి మానవజాతి చేసిన ఆవిష్కరణల వలనే నేడు ఈ భూమిపై అత్యున్నతమైన జీవులుగా మనం జీవించగలుగుతున్నాము. నేటి వైజ్ఞానిక మరియు సాంకేతిక ఆవిష్కరణలు మాత్రమే మన ఉన్నతికి కారణం కాదు. అజ్ఞాతంగా ఉండిపోయిన ఎంతోమంది చేసిన నిస్వార్థసేవలకు మనం హృదయ పూర్వక కృతజ్ఞతలను తెలియజేయాలి.

మనుషులను మార్చివేసిన ముఖ్యమైన ఆవిష్కరణ 'చక్రం'అని చెబుతుంటారు. చక్రాన్ని ఎవరు కనిపెట్టారనే విషయం మనకు తెలియదు. అయితే, ఆ తరువాతే మనిషి ప్రపంచంలో అన్ని దిక్కులకు సులభంగా చేరుకుని నివసించేందుకు కుదిరింది.

'నాగలి'అనే వ్యవసాయ పరికరం కంటే మహత్తరమైన వైజ్ఞానిక ఆవిష్కరణ వేరొకటి లేదు. ఆ పరికరమే 'వ్యవసాయం'అనే విషయాన్ని మనుషులకు పరిచయం చేసింది. మానవజాతి ఆకలిని తీర్చేందుకు ఆ పరికరాన్ని ఎవరు కనిపెట్టారనే విషయం మనకు తెలియదు.

నిప్పును ఉపయోగించుకోవచ్చనే విషయాన్ని ప్రప్రథమంగా కనిపెట్టిన వ్యక్తి మనకు తెలియదు. అయితే, అతనే 'వంట'అనే విషయానికి శ్రీకారం చుట్టిన వ్యక్తి. ప్రత్తి నుంచి నూలును తయారుచేసిన వ్యక్తి ఎవరనేది తెలియదు. ఆకులను, జంతు చర్మాలను ధరించి తిరుగాడిన మానవజాతి, ఆ తదనంతరమే చేనేతను నేర్చుకుంది. పంచెను, చీరను ఉత్పత్తి చేసి గంభీరంగా ధరించి గౌరవప్రదంగా తిరుగాడటం జరిగింది.

ఈవిధంగా మన దైనందిన జీవితంలో ఉపయోగిస్తోన్న ఎన్నెన్నో వస్తువులకు వెనుక, పేరులు తెలియని ఎంతోమంది యొక్క మానవీయత ఉంది.

వారే మహోన్నత మానవీయులు.

అటువంటి మహోన్నత వ్యక్తులలో ఒకరు జోనాస్ ఎడ్వర్డ్ సాల్క్. తన పరిశోధన వలన ప్రపంచంలో గొప్ప ధనవంతునిగా మారే అవకాశం ఉన్నప్పటికీ, జోనాస్ ఎడ్వర్డ్ సాల్క్ నిరాకరించడం జరిగింది.

ఇవాళ రెండు చుక్కల పోలియో మందును తమ పిల్లలకు వేయించే తల్లిదండ్రులకు ఈ అమెరికన్ వైద్య శాస్త్రవేత్తను గురించి తెలిసే అవకాశమే లేదు. ఇవాళ ప్రపంచం పోలియోవ్యాధి బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉంటుందంటే, అందుకు కారణకర్త జోనాస్. ఆయనకు మనం కృతజ్ఞతాంజలి తెలియజేసుకోవాలి. ఆయన జీవితం అత్యంత ఉత్తేజభరితమైనది.

'పోలియో'వ్యాధిని మన పెద్దలు 'బాలపక్ష వాతం'అని పిలుస్తుండేవారు. ఎంతో ఆధునిక పరిజ్ఞానం మన ముందుకొచ్చినప్పటికీ, నేటికాలంలో కూడ ఈ వ్యాధి సోకితే, తగిన చికిత్సావిధానం లేదు; కాబట్టి జాగ్రత్తలు తప్పనిసరి! బాల్యప్రాయములో ఈ వ్యాధి బారిన పడితే, కాళ్ళు చచ్చుబడిపోయి, జీవితాంతము ఇబ్బందులతో నెట్టుకు రావలసిన పరిస్థితి.

సుమారు పాతికేళ్ళ క్రితం వరకు, ఒక సంవత్సరానికి మూడున్నర లక్షలమంది పిల్లలు అంటూ ఈ వ్యాధి బారిన పడటం జరుగుతుండేది. ప్రస్తుతం ఈ వ్యాధి ప్రపంచవ్యాప్తముగా సుమారు వంద మందిని బాధిస్తుందంటే అదొక పెద్ద విషయం. ఈ మార్పుకు వెనుకనున్న కారణకర్త, జోనాస్ ఎడ్వర్డ్ సాల్క్.

అమెరికాలోని న్యూయార్క్ నగరంలో పుట్టిన జోనాస్, వైద్యశాస్త్ర చదువును ముగిస్తున్నప్పుడు, అమెరికా మాత్రమే కాదు...ఈ ప్రపంచమే పోలియో వ్యాధిని చూసి వణికిపోతుండేది. ఒక్కొక్క వేసవి కాలంలో విజృంభిస్తుండే పోలియో వ్యాధి, వేల సంఖ్యలో పిల్లలను బాధిస్తుంటుంది. అప్పుడు

అమెరికన్లు అణుబాంబు తరువాత పోలియో వ్యాధిని తలుచుకుంటూనే భయపడుతుండేవారు. నాటి పరిస్థితులు అంత దారుణంగా ఉండేవి.

వైద్య విద్యను ముగించిన జోనాస్, అందరు వైద్యులవలె చికిత్సలకు సంబంధించిన సేవలను చేయాలని భావించకుండా, వైద్య పరిశోధనవైపు దృష్టిని మళ్ళించడం జరిగింది. ఆయన యొక్క లక్ష్యం, పోలియోవ్యాధికి టీకాను కనిపెట్టడం. ఏడు సంవత్సరాలపాటు రేయింబవళ్ళు కృషి చేస్తూ, ఆ టీకామందును కనిపెట్టడం జరిగింది. వైరస్ తాకిడి వలన పోలియో వ్యాధి సోకుతుంటుంది. 'వ్యాధిని కలిగించే ఈ వైరస్‌ను ప్రయోగశాలలో వృద్ధి చేసి, దాని చెడు లక్షణాలను తొలగించి, ప్రాణంతో శరీరంలోకి చేర్పించినట్లయితే, ఆ వైరసే రోగాన్ని అడ్డుకోగల శక్తిని అందిస్తుంటుంది' అనేదే జోనాస్ ఆవిష్కరణ.

1957 వ సంవత్సరంలో దాదాపు 18 లక్షల పిల్లలకు ఈ టీకామందును వేసి, తన ఆవిష్కరణ విజయవంతమైనదనే విషయాన్ని ప్రకటించినప్పుడు, అమెరికా దేశ ప్రజలు సంతోషానందాలతో వేడుకలను జరుపుకున్నారు. ఏదో ఒక యుద్ధంలో గెలుపును సాధించినంత సంతోషంతో ఉప్పొంగిపోయారు. నమ్మలేనివిధంగా ఓ అద్భుతాన్ని సృష్టించిన మహోన్నత వ్యక్తిగా ఆయనను కీర్తించారు.



మరసటిరోజే ఆయన తయారుచేసిన మందును కొనుక్కునేందుకు ప్రపంచదేశాలన్నీ పోటీలు పడ్డాయి. అన్ని దేశాలూ కొన్ని లక్షల టీకామందుసీసాలను కొనుక్కుని, తమ దేశాలకు చెందిన పిల్లలకు టీకాలను వేయించేందుకు వరుసలో నిలబడ్డాయి. 'జోనాస్ తను కనిపెట్టిన మందుకు కాపీరైట్ హక్కులను తీసుకుని ఉన్నట్లయితే, ఆ రోజుల్లోనే సుమారు 43 వేల కోట్ల రూపాయలను సంపాయించుకుని ఉండొచ్చు'అంటూ ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆయన ఎంతటి ధర చెప్పినప్పటికీ, చెల్లించేందుకు ఎన్నో ధనిక దేశాలు సిద్ధంగా ఉన్నాయి.

తత్ఫలితంగా జోనాస్ ప్రపంచంలో నెం : 1 ఐశ్వర్యవంతునిగా మారిపోయివుండొచ్చు. అయితే పేదింటి చిన్నారులకు పోలియోమందు లభించివుండేది కాదు. కాబట్టి, జోనాస్ తన పరిశోధనకు కాపీరైట్ హక్కులను తీసుకునేందుకు ఆశించలేదు. దానిని మానవజాతికి ఉచితంగా అందించాడు. 'మీరు కాపీరైట్ హక్కులను తీసుకుని సంపాయించాలనుకోవడం లేదు, ఎందుకు?'అనే ప్రశ్నకు ఆయన జవాబు, ''సూర్యుడికి ఎవరైనా కాపీరైట్ హక్కును అడిగేందుకు కుదురుతుందా?''

తన పరిశోధనతో మాత్రమే కాదు, మానవీయతతో మనలను కాపాడిన ఇటువంటి మహోన్నత వ్యక్తులను కీర్తించుదాం. ●

## ఉన్నత సూక్తులు

ఉన్నత భావనలు కలిగిన వ్యక్తులు ఏ ఒక్కరోజు కూడ వ్యథాభరితులైపోవడం లేదు.

**– మహాత్మాగాంధీ**

అత్యున్నత శిఖరాలను అందుకోవాలని కోరుకుంటే, అట్టడుగు స్థాయి నుంచి మొదలుపెట్టండి.

**– సైరస్**

ఉత్సాహంతో కూడిన కృషి లేకుండా ఏ ఒక్క ఉన్నతమైన విజయాన్ని సాధించేందుకు కుదరదు.

**– ఎమర్సన్**

నిరాడంబరత, స్వచ్ఛత ఒకరిని ఉన్నతమైన వ్యక్తిగా మార్చేస్తున్నాయి.

**– కెంబిల్**

మీ భావనలను మార్చుకుంటే, మీరు ఈ ప్రపంచాన్నే అభివృద్ధి పరుచగలరు.

**– నార్మన్ విన్సెంట్ పీల్**

నాణేలు శబ్దాలను చేస్తుంటాయి. కానీ, రూపాయినోట్లు శబ్దాలను చేయవు. మీ విలువ పెరిగేకొలదీ ప్రశాంతతను పాటించాలి.

**– షేక్‌స్పియర్**



# ఏది ఉన్నతిని అందిస్తుంది?

'ఖద్దరును ధరించి గౌరవప్రదంగా జీవించుదాం'అని ఉపదేశించి, చివరివరకు మన పారంపర్య వస్త్రమైన పంచెను ధరించి, జీవితాన్ని కొనసాగించిన మహాత్మాగాంధీని మనం 'జాతి పిత'గా కీర్తిస్తున్నాము. దుస్తులు, ఆహారం, పని అంటూ అన్నింటిలో స్వదేశీ భావనను బోధించిన ఆయనను నిత్యం స్మరించుకుంటూనే ఉంటున్నాము. అయితే, అంతగా ఆయన గురించిన సంగతులను చెప్పుకుంటున్న మనం, ఆయన బోధించిన జీవన సిద్ధాంతాలను పాటిస్తున్నామా?

మన పారంపర్యం నుంచి తొలగిపోయి ఎంత దూరానికి వచ్చామనే విషయాన్ని గాంధీజీని తలుచుకుంటూ గుర్తుచేసుకుందాము. పాశ్చాత్య దేశాల నుంచి ఫ్యాషన్స్‌ను కాపీ కొట్టి మన పారంపర్య వస్త్రధారణను, సంస్కృతి సంప్రదాయాలను మరచిపోతున్నాము. ఆహారపు అలవాట్లను కాపీ కొడుతూ, మన పారంపర్య ఆహార పద్ధతులను మరచిపోతున్నాము. ఉద్యోగ అవకాశాల కోసం విదేశీ భాషలను నేర్చుకుంటున్న మనం, మన మాతృభాషను కూడ మరచిపోతున్నాము. మనలో పలువురి జీవనశైలి ఆవిధంగా మారిపోయింది. మన దగ్గర నుంచి కుటుంబవ్యవస్థ, ఆహారపు పద్ధతులు, యోగ, ఆయుర్వేదం, తత్త్వజ్ఞానం అంటూ పలు విషయాలను నేర్చుకునేందుకు ప్రపంచం నలుమూలల నుంచి విదేశీయులు మన దేశానికి వస్తున్నారు. అయితే మనం, మన సంస్కృతి సంప్రదాయాల విషయమై గర్వంగా భావిస్తున్నామా?

కొన్ని ప్రశ్నలకు జవాబులను వెదికితే, మనకు ఏది ఉన్నతిని అందిస్తుందనే విషయం అర్థమవుతుంది.

ఒక దేశము యొక్క సిరిసంపదలు, కీర్తిప్రతిష్టలకు ఆ దేశం యొక్క పారంపర్యం మాత్రమే కారణకర్తగా ఉండేందుకు కుదరదు. ఐదువేల సంవత్సరాలకు పైబడిన నాగరికతను కలిగినది మన భారత దేశం. ఇతర దేశాలు వస్త్రం అనే ఒక విషయాన్ని కనిపెట్టేందుకు ముందే కళాత్మకంగా చేనేత వృత్తి నైపుణ్యంతో మన పూర్వీకులు సాధనలు చేశారు. ఎన్నో రకాలైన ఆభరణాలను తయారుచేసి ధరించడం జరుగుతోంది. ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్ వంటి దేశాలకు మూడు వందల సంవత్సరాలకు మించిన చరిత్ర లేదు. అయితే ఆ యా దేశాలు మనకంటే సిరిసంపదలతో వర్ధిల్లుతున్నాయి.

ఒకదేశం యొక్క అభివృద్ధికి ప్రకృతి వనరులు మాత్రమే కారణకర్తలుగా ఉండేందుకు కుదరదు. ఒక్కొక్కరోజు భూకంపాన్ని ఎదుర్కొంటుండే దేశం, జపాన్. కొండలతో కూడిన ఆ దేశంలో ఏదీ సాధ్యం కాదు. అయితే ఆర్థికపరంగా ప్రపంచంలో రెండవస్థానాన్ని జపాన్ దేశం దక్కించుకుంది. ఒకప్రక్క ప్రకృతి వనరులను దిగుమతి చేసుకుంటూ, ఇంకొకప్రక్క ఎన్నెన్నో సాంకేతిక పరికరాలను ఎగుమతి చేస్తోంది. చాక్లెట్‌కు మూలపదార్థమైన కోకోను పండించేందుకు తగిన వాతావరణ పరిస్థితులు లేని, అత్యంత శీతల ప్రదేశాలతో కూడిన స్విట్జర్లాండ్ దేశమే, ప్రపంచంలో అత్యధికంగా చాక్లెట్స్‌ను తయారుచేస్తోంది. సంవత్సరంలో నాలుగు నెలలు మాత్రమే వ్యవసాయం; పశువులను మేపేందుకు కూడ తగినంత చోటు లేదు. అయితే ఇక్కడే అత్యున్నతమైన పాలఉత్పత్తులు తయారుచేయబడుతున్నాయి. అయితే ప్రకృతి వనరులకు కొదవే లేదు; జీవనదులు ప్రవహిస్తుండే ఆఫ్రికన్ దేశాలు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్నాయి.

వైజ్ఞానిక సంపద కూడ కారణకర్తగా ఉండేందుకు కుదరదు. అతి పెద్ద కార్పొరేట్ సంస్థలలో అధ్యక్ష పదవులను నిర్వహిస్తోన్నవారిలో ఎక్కుమమంది ఐశ్వర్యవంతమైన అమెరికా, ఐరోపా దేశాలలో ఉన్నారు. 'పేద దేశాలలో కూడ గొప్ప ప్రతిభావంతులకు, శాస్త్రవేత్తలకు కొదవ లేదు'అని వారు నిరూపిస్తున్నారు.


పుట్టిన జాతి, చర్మపురంగు కూడ ఒక దేశం యొక్క బలిమికి కారణం కాదు. మూఢులు అంటూ ముద్రవేయబడిన ఒక జాతివారు, తాము ఇంకొక దేశానికి చేరుకున్నప్పుడు ప్రేమాభిమానాలతో పనులను చక్కబెట్టడం జరుగుతోంది. 'పాములోళ్ళ దేశం'అంటూ భారత దేశాన్ని హేళన చేసిన పాశ్చాత్యదేశాలు, భారతదేశపు ఇంజినీర్లు

మరియు వైద్యుల ప్రతిభను చూసి ఆశ్చర్యపోతున్నాయి. భారతీయ ఇంజినీర్లు లేకపోతే, అమెరికా దేశంలో సాంకేతిక అభివృద్ధి లేదు. భారతీయ వైద్యులు లేకపోతే, ఇంగ్లాండ్‌లో వైద్యసేవలుస్తంభించిపోతాయి. ఈవిధంగా ప్రపంచవ్యాప్తంగా భారతీయులు తమ యొక్క ప్రతిభాపాటవాలతో సేవలను అందిస్తూ ఉన్నతిని సాధిస్తున్నారు.

మరైతే సమస్య ఏమిటి?

విద్య, సంప్రదాయ విలువలతో తరతరాలుగా తీర్చిదిద్దబడుతోన్న ప్రజల యొక్క మనోభావనలే నిజమైన కారణం. అభివృద్ధి చెందిన, శక్తివంతమైన, సిరిసంపదలతో కూడిన దేశాలలో ఎక్కువ మంది ప్రజల నడవడికలను చూసినప్పుడు, వారు తమ జీవితంలో కొన్ని లక్ష్యాలను తప్పకుండా పాటిస్తున్నారనే విషయం అర్థమవుతోంది. ఆ లక్ష్యాలను పాటిస్తూ, వారు తమ జీవితాలలో ఉన్నతిని పొందుతున్నారనేది నిజం.

- ఈవిధంగానే జీవించాలనే లక్ష్యం.
- ఏ పనిలోనైనా నాణ్యత.
- బాధ్యతను స్వీకరించే మనోభావం.
- చట్టాలను, విధులను పాటించడం.
- ఇతరుల హక్కులను గౌరవించడం.
- ఇష్టపడుతూ పనులను చేయడం.
- సమయపాలన.
- దేనినైనా స్థిరచిత్తంతో ఖచ్చితంగా చేయడం.
- భవిష్యత్తుకోసం పొదుపు చేసి, పెట్టుబడి పెట్టడం.





జీవితానికి మూలాధారమైన ఈ విధులను మనదేశంలో ఎంత మంది పాటిస్తున్నారు? ప్రకృతి వనరులు లేకపోవడం వల్లనో, ప్రకృతి మనపట్ల దయ చూపించకపోవడం వల్లనో మనదేశం పేద దేశంగా ఉండిపోవడం లేదు. మన మనోభావనలలోనే సమస్యలు ఉన్నాయి. జీవితాన్ని తీర్చిదిద్దే ఉన్నత విలువలను పాటించడాన్ని, తరువాతి తరాలకు నేర్పించడాన్ని వదిలేశాము.

'భారతీయులు విమానాన్ని హైజాక్ చేసే తీవ్రవాదులుగా మారేందుకు ఎట్టి పరిస్థితులలో కుదరదు' అనే ఓ క్రూరమైన హాస్యోక్తి, విదేశాలలో నివసిస్తోన్న భారతయుల మధ్య చక్కర్లు కొడుతుంటుంది. దీనిని పలువురు భారతీయులు తోటివారికి చెబుతుంటారు.

- ఎప్పుడూ ఆలస్యంగా వెళ్ళడాన్ని అలవాటు చేసుకున్న మనవాళ్ళు, విమానాన్ని సరైన సమయానికి చేరుకోరు.
- ఇంకితజ్ఞానం లేకుండా అరిచినట్లుగా మాట్లాడుతుండటం వలన అందరిచే గమనించబడి, దొరికిపోతుంటారు.
- విమానంలో ఉచితంగా అందించబడుతుండే ఆహార పదార్థాలను తింటూ, పానీయాలను త్రాగుతూ, తాము ఎందుకు వచ్చామనే విషయాన్ని మరచిపోతుంటారు.
- రహస్యాలను కాపాడటం చేతగాని మనవాళ్ళ వలన ఒక వారానికి ముందే హైజాక్ పథకం లీకైపోతుంటుంది.
- ఆరోజు ముఖ్యమైన క్రికెట్ పోటీ ఉంటే, దృశ్య శ్రవణ యంత్రములో దానిని చూస్తూ, హైజాక్ పథకాన్ని వాయిదా వేస్తుంటారు.
- చేతిలో ఆయుధం ఉన్నదనే గర్వాతిశయంతో, ఏమీ తెలియక పోయినప్పటికీ, విమానాన్ని నడపడాన్ని మొదలుపెడుతుంటారు. వారి ప్రాణాలను గురించిన అక్కర కూడ ఉండదు.
- హైజాక్ బృంద సభ్యులలో బేధాలు తలెత్తి, అక్కడే కొట్టుకుంటూ ఉండిపోతుంటారు.

- ఈవిధంగా కొనసాగుతుంటుంది ఆ పట్టిక. ఈ హాస్యోక్తిని విన్నప్పుడు, హాస్యంగా అనిపించినప్పటికీ, పలువురి భారతీయుల బలహీనతలను స్పష్టంగా చూపిస్తుండే హాస్యోక్తి ఇది.

మన బలహీనతలను, బలాలను అవగతం చేసుకుని మనం అభివృద్ధి చెందేది ఎప్పుడు?!

# గూడు నుంచి బయటకు వచ్చేయండి!

**లాబ్‌స్టర్ అనేది సముద్రంలో జీవించే ఒక ప్రాణి. రొయ్య, ఎండ్రకాయి కలబోతలా ఉంటుంది. మృదువుగా ఉంటుండే ఈ జీవి, గట్టిదైన ఓ పెంకులో భద్రంగా ఉంటుంటుంది. పెద్ద చేపలు దానిని మ్రింగినప్పుడు, ఈ పెంకు దానిని కాపాడుతుంటుంది.**

లాబ్‌స్టర్ పుట్టినప్పట్నుంచి పెరుగుతూనే వుంటుంది. అయితే దాని పెంకు మాత్రం పెరగదు. ఆ పెంకు అదే స్థాయిలో ఉంటుంటుంది. మరైతే లాబ్‌స్టర్ ఎలా పెరుగుతోంది?


అది పెరుగుతున్నప్పుడు, పెంకు దానిని బిగించి పట్టు కుంటుంది. అందులో ఉండటమనేది లాబ్‌స్టర్‌కు కష్టంగా ఉంటుంది. 'తనకు రక్షణ కల్పించేదిగా ఉన్నప్పటికీ, ఆ పెంకు తన పెరుగుదలకు అడ్డంకిగా ఉంటోంది' అనే విషయాన్ని లాబ్‌స్టర్ అర్థం చేసుకుంటోంది. వెంటనే అది సముద్రంలో లోతైన ప్రాంతానికి చేరుకుంటోంది. ఆ పెంకు నుంచి బయటపడు తుంది. పెద్ద పెద్ద చేపలు తనను మ్రింగలేని విధంగా రాళ్ళ మధ్య దాక్కుంటుంది.

తనపై కొత్తగా వేరొక పెంకు పెరిగేంతవరకు వేచియుంటుంది. ఆ తద నంతరమే బయటకు వస్తుంటుంది. లాబ్‌స్టర్ ఇంకొంచెం పెరిగినప్పుడు, ఈ పెంకు కూడ దానిని ఇబ్బంది పెడుతుంటుంది. ఆ పెంకు దానిని బిగి స్తుంటుంది. నానా అవస్థలు పెడుతుంది. అంతకు ముందులాగానే సము ద్రంలో లోతైన ప్రాంతానికి చేరుకుని, పెంకును వదిలించుకుని, మరలా కొత్త పెంకు పెరిగేంతవరకు వేచియుంటుంది. ఈవిధంగా తన జీవితంలో పలుమార్లు చేస్తుంటుంది.

'అయ్యో, ఈ పెంకు లేకపోతే మనకు జీవితమే లేదే!' అని అనుకున్న ట్లయితే, అది పెరిగేది కాదు. 'ఇది చాలు' అనుకుని గట్టిగా శ్వాసను పీల్చుకుంటూ, ఆ పెంకుతోనే జీవితాన్ని కొనసాగించడం జరిగేది. అయితే తనకు రక్షణకవచంలాగనున్న పెంకు, తనను బిగించిపెడుతున్నదనే విష యాన్ని గ్రహించి, దాని నుంచి బయటపడుతుండే ఒక్కొక్క క్షణాన్ని లాబ్‌స్టర్ ఆస్వాదిస్తోంది.

కాబట్టి, జీవితంలో ఎదురవుతుండే సమస్యలు, ఇబ్బందులు పెడు తుండే కష్టనష్టాలన్నీ మన పురోభివృద్ధి కోసమైన పరీక్షలనే విషయాన్ని అవగతం చేసుకోవాలి. వాటిని చక్కగా ఉపయోగించుకుంటూ జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలి.

పక్షి పిల్లలు, తమ యొక్క చిన్న అవయవాలతో గ్రుడ్డు పెంకులను పగులగొట్టుకుని బయటపడుతుంటాయి. 'మనకు పెంకు మాత్రమే తగిన రక్షణ' అని అవి భావించినట్లయితే, ఈ ప్రపంచాన్ని అవి చూసేందుకే కుద రదు. విత్తనాలు, తమ చుట్టూవున్న కఠినమైన పొరలను చించుకుని, భూమిని చీల్చుకుని మొలకెత్తి పైకి పెరుగుతున్నాయి. తన చుట్టూ ఒక గూడును




కట్టుకుని, అందులో ఎన్నో రోజులు వేచియుండే గొంగళిపురుగే, ఒక సీతాకోకచిలుకలాగ కొత్త అవతారాన్ని ధరిస్తోంది.

మనం పగులగొట్టుకుని బయటపడాల్సిన ఎన్నెన్నో గూడులు మనముందు ఉండొచ్చు. వాటిని పగులగొట్టుకుని ముందుకు సాగాలి. ఎంతటి బలమైన అడ్డంకులను మనం పగులగొడుతుంటామో, అంతటి స్థాయికి ఎదుగుతుంటాము. 'ఈ అడ్డంకి ఇంత పెద్దదిగా ఉందే?'అనుకుంటూ కలత చెందవద్దు. మనం పగులగొట్టలేని గూడులు ఈ ప్రపంచంలో లేవన్నది నిజం.

దొరికినదానితో తృప్తి చెంది, 'ఇదే మనకు శాశ్వతం'అంటూ ఉండిపోతుండేవారు పురోగమించడం లేదు. కలలను నిజం చేసుకునేందుకు సొగసైన గూడులను పగులగొట్టుకుని బయటపడటం ఒక్కటే మార్గం. అందుకోసం ఏం చేయాలి?

- దేనినైనా మామూలు స్థితికంటే విభిన్నముగా చేయడమనేది ఒకే విధమైన గానుగెద్దు ఆలోచన మరియు అటువంటి జీవనశైలి నుంచి బయటపడేందుకైన మొదటిమెట్టు. ఆ పద్ధతిని ఆహారం నుంచే ప్రారంభించవచ్చు. ఇప్పటివరకు తినని కాయగూరలను కొనుక్కుని వండుకోవచ్చు. ఆ కొత్త ఆహారపదార్థాలను రుచి చూడండి. మామూలు పరిస్థితుల నుంచి బయటపడి కొత్తగా ప్రయత్నించండి.
- దినసరి కార్యక్రమాలను ఒక యంత్రంలాగ చేస్తూ ఉండిపోకుండా విభిన్నత్వాన్ని వెదకండి. ఎదురుగా వస్తున్న పెద్దాయనను, కార్యాలయంలోని కాపలాదారుని, తోటి ఉద్యోగులను చూస్తూ చిరునవ్వులను చిందించండి. పరిచయస్థులను చూసినప్పుడు, అక్కరతో వారి క్షేమసమాచారాలను అడిగి తెలుసుకోండి.
- 'మీరు ఇంతే. మీ ఆసక్తి ఇదే' అంటూ ఎవరో ఒకరు మీ గురించి తీర్మానించేందుకు అనుమతించవద్దు. శ్రావ్యమైన తెలుగు పాటలే మీరు ఇష్టపడినట్లయితే, గబాల్న పాశ్చాత్య సంగీతాన్ని వింటూ ఆనందించండి. యాక్షన్ చలనచిత్రాలను చాలా ఇష్టంగా చూస్తూ ఉంటారా? ఒక మార్పుకోసం యాభైసంవత్సరాల క్రితం నిర్మించబడిన బ్లాక్ అండ్ వైట్ కన్నీటి కథతో కూడిన చలన చిత్రాన్ని ప్రశాతంగా కూర్చుని చూడండి.
- ఎప్పుడూ కార్యాలయానికి ద్విచక్రవాహనంపై వెళ్తుంటారా? ఒకరోజు అకస్మాత్తుగా దానికి బదులుగా బస్సులో వెళ్ళండి. ఇంకొకరోజు సైకిల్‌ను త్రొక్కుకుంటూ వెళ్ళండి. ఎప్పుడూ వెళ్ళే దారిలో కాకుండా వేరొక దారిలో వెళ్ళేందుకు ప్రయత్నించండి.
- కార్యాలయంలో, స్నేహబృందంలో, బంధురికాలలో కొంత మందితోనే మీరు ఆత్మీయంగా మాట్లాడుతుంటారు. మిగతా వ్యక్తులను క్షేమసమాచారాలను అడగటంతోనే సరిపెట్టుకుంటే, ఆ పద్ధతిని మార్చుకునేందుకు ప్రయత్నించండి. కొత్త స్నేహితులను, బంధువులను వెదుక్కుంటూ వెళ్ళి, వాళ్ళతో కలసిపోయేందుకు ప్రయత్నించండి. మీకు కొత్త కొత్త విషయాలు తెలుస్తుంటాయి. స్నేహబృందం, బంధురికం పెరుగుతున్నప్పుడు, కొత్త కొత్త అవకాశాలకు తగిన తలుపులు తెరుచుకుంటుంటాయి.
- వారాంతపు రోజులలో షాపింగ్, దృశ్యశ్రవణ యంత్రాన్ని చూడటం, స్నేహితులతో కబుర్లు అంటూ మీ సమయం ఖర్చు అవుతుంటుందా? దానిని వెనువెంటనే మార్చేయండి. అకస్మాత్తుగా ఏదైనా స్వచ్ఛంద సంస్థలో కలసిపోయి సేవలు చేయండి. వ్యక్తిత్వ వికాస తరగతులకు హాజరయ్యేందుకు ప్రయత్నించండి. ఆలయాలలో నిర్వహించబడుతుండే పురాణకాలక్షేపాలను వినండి. కొత్త కొత్త ప్రదేశాలను చూడగలగడం, నూతన వ్యక్తుల పరిచయాలు ఏర్పడుతుంటాయి.



- బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు, నడక వ్యాయామాన్ని చేస్తున్నప్పుడు, ఎక్కడైనా వేచియున్నప్పుడు, చెవులకు ఇంపైన సంగీతాన్ని వినడం , చరవాణి తెరపై ఏవేవో దృశ్యాలను చూస్తుండేవారికి కొత్త కొత్త అనుభవాలు లభించడం లేదు. వెదుకులాటను విస్తరించండి. మీ చుట్టూవున్న ప్రపంచాన్ని వీక్షించండి. అక్కడున్న వ్యక్తులతో మాట్లాడండి. ఇతరుల మాటలను చెవులారా వినండి.
- వివాదాలు ఆరోగ్యవంతమైనవే. కార్యాలయ సిబ్బందితో లేక స్నేహబృందంతో మంచి భావనలను గురించిన వివాదాలలో మునిగిపోండి. ఎదుటివారు చెప్పే విషయాలకు తలాడిస్తూ తొలగిపోవడం సరైన పద్ధతి కాదు. వివాదాల ద్వారా ఎన్నెన్నో కొత్త విషయాలను తెలుసుకోవచ్చు. మనలో కొత్త కొత్త ఆలోచనలను రేకెత్తిస్తుంటాయి. ఒక్కొక్క విషయాన్ని నూతన దృక్కోణంతో చూడవచ్చు. ఫలితంగా మనకు ఎన్నో కొత్త కొత్త అవకాశాలు లభిస్తుంటాయి. ఆ తరువాత దశకు చెందిన అభివృద్ధికి ఇవి సాయపడుతుంటాయి. ●

ఆయన చైనాలో ఓ పేదకుటుంబంలో జన్మించాడు. ఆ రోజుల్లో చైనా పేదరికంతో కొట్టుమిట్టాడుతుండేది. ఆయన, తన బాల్యప్రాయంలోనే 'పేదరికం నుంచి బయటపడేందుకు చదువు ఒక్కటే ఉత్తమ మార్గం'అని భావిస్తుండేవాడు. అయితే, అతను చదువులో ప్రథమస్థానాన్ని పొందే విద్యార్థికాదు. పాఠశాలచదువును ముగించి, కళాశాలలో చేరేందుకు ప్రవేశ పరీక్షలకు సంబంధించి, నాలుగు సంవత్సరాలపాటు పోరాడి, చివరకు ఎంపికయ్యాడు. 'ఇతరులలో లేనిది, ఏదో ఒక లక్షణాన్ని నేను అభివృద్ధి పరుచుకోవాలి. అదే నా ఉన్నతికి తగిన మార్గం' అని భావించాడు. అందరూ చైనా భాషనే మాట్లాడుతుండగా, ఇతను మాత్రం ఆంగ్లభాషను నేర్చుకున్నాడు. ఆంగ్లం మాట్లాడ్డంలో నైపుణ్యతను పెంచుకునేందుకు విదేశీ యాత్రీకులకు ట్రావెల్ గైడ్‌గా ఉచిత సేవలను అందించాడు.

అమెరికాకు వెళ్ళి, హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో వ్యాపార నిర్వహణను గురించి చదువుకోవాలనేది ఆయన కల. పదిసార్లు ప్రయత్నించాడు. అన్నిసార్లు నిరాకరించబడ్డాడు. 'ఏదో ఒకరోజు నేను ఇక్కడకు వచ్చి పాఠాలను చెబుతాను'అంటూ తన మనస్సులో గట్టిగా తీర్మానించుకున్నాడు.

కళాశాల చదువును ముగించిన తరువాత 30 సార్లు ఉద్యోగాల కోసం ప్రయత్నించి విఫలమయ్యాడు. 'మీ దగ్గర చెప్పుకునేందుకు ఎటువంటి ప్రతిభాపాటవాలు లేవు'అంటూ ఆయనకు ఉద్యోగావకాశాలను ఏ ఒక్కరూ ఇవ్వలేదు. అప్పుడే కె.ఎఫ్.సి సంస్థ చైనాలో అడుగుపెట్టింది. అక్కడికి కూడ వెళ్ళి ఉద్యోగ ప్రయత్నం చేశాడు.

# పురోభివృద్ధికి రెండు ఉదాహరణలు!


జాక్ మా


కర్నల్ శాండర్స్

ఈయనతోపాటు మొత్తం 24 మంది అభ్యర్థులు ముఖాముఖి పరీక్షలకు హాజరయ్యారు. మిగతా 23 మందికి ఉద్యోగాలు లభించాయి, ఈయన ఒక్కడికి తప్ప!

అయితే, ఈ నిరాకరింపులన్నీ ఆయన మనస్సును మరింతగా దృఢపరిచాయి. ఆంగ్ల ఉపాధ్యాయునిగా ఉద్యోగంలో చేరాడు. 1995వ సంవత్సరం అంతర్జాలయుగం మొదలవుతోంది. అందులో మంచి

భవిష్యత్తు ఉంటుందని ఊహించాడు. 'అలీబాబా' అనే అంతర్జాల వర్తక సంస్థను ప్రారంభించాడు. ఆ సంస్థను ప్రారంభించిన కొన్ని నెలలలోపే దివాలా స్థితికి చేరుకుంది. వెంటనే తన స్నేహితులలో 17 మందిని పిలిచాడు. 'ఇది భవిష్యత్తులో మంచి లాభాలను సంపాయించిపెట్టే ఒక కల. నేను నమ్మకంతో ప్రారంభించిన ఈ కలల సంస్థలో పెట్టుబడులను పెట్టండి' అని అభ్యర్థించాడు. వారు పెట్టుబడులను పెట్టారు.

ఇవాళ అలీబాబా సంస్థ, ప్రపంచంలో చాలా గొప్ప ఆన్‌లైన్ వర్తక సంస్థ. దానిని ప్రారంభించిన జాక్ మా, ప్రపంచంలోని ధనవంతుల పట్టికలో చోటును సంపాయించుకున్నాడు. అమెరికాదేశంలోనే కొన్నివేలమందికి ఉద్యోగావకాశాలను కల్పించాడు. ఏ హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఆయన చదువుకునేందుకు స్థానాన్ని కల్పించలేదో, అదే హార్వర్డ్ విశ్వవిద్యాలయం, స్నాతకోత్సవంలో ఉపన్యసించేందుకు ఆయనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించింది.

**జా**క్ మా యువప్రాయంలో ఉద్యోగ అభ్యర్థన చేసినప్పుడు, అతడిని నిరాకరించిన కె.ఎఫ్.సి సంస్థ కూడ ఈవిధంగా ఒకరి యొక్క కలే. ఆయన పేరు కర్నల్ శాండర్స్.

ఆయనకు ఐదేళ్ళప్రాయంలో తండ్రి చనిపోయాడు. నానా అవస్థలు పడుతూ పాఠశాల చదువును ముగించి, 16 యేళ్ళప్రాయంలో చదువుని నిలిపేసి, ఉద్యోగ ప్రయత్నాలను మొదలుపెట్టాడు. ఒక సంవత్సరంలో నాలుగు ఉద్యోగాలలో చేరి, ఆ నాలుగుచోట్ల 'నువ్వు ఈ పనికి పనికిరావు' అంటూ తరిమివేయబడ్డాడు. 18 యేళ్ళ ప్రాయంలో పెళ్ళయ్యింది. ఆ తరువాత రైల్వే ఉద్యోగంలో చేరాడు. ఏవేవో ఊరులలో నాలుగు సంవత్సరాలపాటు విధులను నిర్వహించాడు. అక్కడ్నుంచి కూడ బహిష్కరించబడ్డాడు. ఆ సమయంలో భార్య, అతనితో తగాదా పడి విడిపోయింది. ప్రియమైన కూతురుని కూడ తీసుకెళ్ళిపోయింది.

ఆ తరువాత సైన్యంలో చేరి, అక్కడ్నుంచి కూడ తరిమివేయబడ్డాడు. జీవితభీమా సంస్థలో సేల్స్‌మ్యాన్‌గా చేరి, అక్కడ్నుంచి కూడ బహిష్కరించబడ్డాడు. ఒక చిన్న భోజనశాలలో వంటలను చేస్తూ, పాత్రలను కడుగుతూ జీవితాన్ని నెట్టుకొస్తున్నప్పుడు, కూతురుని అపహరించి తన దగ్గర ఉంచుకునేందుకు ప్రయత్నించాడు. కిడ్నాప్ కూడ సరిగ్గా చేయలేక దొరికిపోయాడు. ఆ తరువాత అతని భార్య జాలిపడి, కూతురుని తీసుకొచ్చి అతనితో పాటు జీవించడం మొదలుపెట్టింది. 65 యేళ్ళ వరకు ఈవిధంగా దొరికిన పనులను చేస్తూ జీవితాన్ని నెట్టుకొచ్చాడు. పదవీ విరమణ పొందినప్పుడు, అతని చేతుల్లో కేవలం 105 డాలర్లు మాత్రమే ఉన్నాయి. 'మన విలువ ఇంతేనా!' అని ఆలోచించినప్పుడు, అతనికి ఏడుపు పొంగుకొచ్చింది. ఆత్మహత్య చేసుకోవాలని తీర్మానించుకున్నాడు. దానికిముందు ఒక ఉత్తరాన్ని వ్రాసి పెట్టేందుకు కూర్చున్నాడు. తన జీవితాన్ని గురించి ఒక్కసారి తలుచుకున్నప్పుడు ఒక ప్రశ్న తలెత్తింది. 'మిగతావారికంటే నేను ఏ విషయంలో ప్రతిభగలవాడిని?'

దానికి తగిన జవాబు కూడ అతని దగ్గర ఉంది. ఆయన వంటలను చక్కగా చేస్తాడు. తన దగ్గరున్న డబ్బులతో కోడిమాంసాన్ని కొని, విభిన్నమైన పద్ధతిలో కోడిమాంసం వేపుడును వండటం జరిగింది. ఆయన నివసించిన అమెరికాలోని కెంటకీ ప్రాంతంలో ఆ కూరను చాలామంది ఇష్టపడి కొనుక్కుని తిన్నారు. వెంటనే ఆయన 'కె.ఎఫ్.సి' పేరిట ఓ భోజనశాలను ప్రారంభించాడు. అనంతరం పలు ఊర్లలో దానికి శాఖలు మొదలయ్యాయి. అమెరికాను దాటుకుని ప్రపంచ పర్యంతం కె.ఎఫ్.సి భోజనశాలలు ప్రారంభమయ్యాయి. 65 యేళ్ళ ప్రాయంలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్న కర్నల్ శాండర్స్, 83 యేళ్ళ ప్రాయంలో ప్రపంచవ్యాప్తంగా 5,000 శాఖలను కలిగిన భోజనశాల సంస్థ యొక్క అధిపతిగా ఉన్నతిని సాధించాడు.

విభిన్నతతో, ఏ వయస్సులోనైనా అభివృద్ధిని పొందవచ్చు. ●


రామ్‌రాజ్

# తేటతెలుపు

| భావనలు |

**THEATA TELUPU**

**తెలుగు మాసపత్రిక**

సంపుటి - 5 సంచిక - 10

జనవరి, 2023

విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు

**కె.ఆర్. నాగరాజన్**

సంపాదకుడు

**టి.జె. జ్ఞానవేల్**

కార్యనిర్వాహక సంపాదకుడు

**ఐ. అరుణ్**

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ

తరు మీడియా (ప్రై) లిమిటెడ్

నెం : 10/55, రాజు స్ట్రీట్,

వెస్ట్ మాంబళం, చెన్నై - 600033.

email: contacttharu@gmail.com



ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.



Published by

**K.R. NAGARAJAN**

Published from

10, Sengunthapuram, Mangalam Road

TIRUPUR-641604, TAMILNADU

Phone No : 0421- 4304106

Cell No : 98422 74137

ఆ నలుగురు స్నేహితులకు వేటాడటం పట్ల అమితాసక్తి. తమ నగరానికి ప్రక్కనున్న కొండ ప్రాంతపు అడవులకు ఎప్పుడైనా వేటకు వెళ్తుంటారు. చట్టాలు, విధులను గురించి ఏమాత్రం పట్టించుకోకుండా వేటాడుతుంటారు. అడవి దున్నలను వేటాడటమనేది వాళ్ళకు ఎంతో సాహసోపేతమైన విషయం. తుపాకీ, కత్తి, టార్చ్ లైట్లు అంటూ అన్నివిధాలైన పరికరాలతో అడవికి చేరుకుంటుంటారు. అడవిలో బస చేసి వేటాడే రోజులకు తగినవిధంగా ఆహారము, మంచినీళ్ళు అంటూ అన్నింటినీ తీసుకెళుతుంటారు. ఒక వాహనంలో అడవికి చేరుకుంటుంటారు. వేట ముగియగానే ఓ వాహనచోదకుడిని చరవాణి పిలుపుతో రప్పించి, ఇళ్ళకు చేరుకుంటుంటారు.

ఎప్పటిలాగానే ఈసారి కూడ వేట ముగియగానే వాహనచోదకుడిని చరవాణి పిలుపుతో రప్పించారు. ఒకమినీవ్యాను వచ్చింది. మనిషికొక అడవి దున్నను వేటాడి వుండటాన్ని చూసిన వ్యాన్ వాహన చోదకుడు విభ్రాంతికి లోనయ్యాడు. ''ఈ నాలుగింటిని వ్యాను లోకి ఎక్కించి, మీరు కూడ వ్యానులో రావాలంటే వ్యాను ముందుకు కదలదు. అంత బరువును ఈ మినీవ్యాను భరించ లేదు'' అని చెప్పాడు.

అయితే ఆ నలుగురు పోట్లాటకు దిగారు. ''పోయిన సంవత్సరం కూడ ఇదేవిధంగా అడవిదున్నలను, నీ వ్యానులాంటి వ్యానులోనే తీసుకుని వెళ్ళాము. బరువును భరించ లేదని ఎందుకు అబద్ధం చెబుతున్నావు?'' అంటూ భీకరముగా అరిచారు. మద్యపాన మత్తులోనున్న వాళ్ళందరితో వాదన చేయని ఆ వాహనచోదకుడు, అడవిదున్నలతో సహా అందరినీ వ్యానులోకి ఎక్కించాడు.

కొండపై ఒక ఎత్తైన ప్రాంతములో పైకి వెళుతున్నప్పుడు సదరు వ్యాన్ బ్యాలెన్స్ తప్పి క్రింద పడిపోయింది. అదృష్టవశాత్తు ఎవ్వరికీ పెద్ద గాయాలు ఏర్పడలేదు. కింద పడి పైకి లేచిన వాహనచోదకునికి, ఆ నలుగురిలో ఇద్దరి మాటలు చెవినబడ్డాయి.

''ఈ వ్యాను ఎక్కడ పడిందిరా?!''

''పోయిన సంవత్సరం ఇదే విధముగా నాలుగు అడవిదున్నలను ఎక్కించుకుని వెళ్తున్నప్పుడు పడిపోయామే...ఇప్పుడూ అదేచోట పడ్డాము...''

**తప్పుల నుంచి పాఠాలను నేర్చుకోనివారు సాధనలు చేయలేరు.**



# కథా సమయం • కథా సమయం • కథా సమయం • కథా సమయం •



సరిహద్దు ప్రాంతంలో యుద్ధం జరుగుతోంది. యుద్ధరంగానికి సైనికవీరులను తీసుకెళ్ళేందుకు, వారికి అవసరమైనవాటిని అందించేందుకు, శత్రుసైన్యముపై గుండ్ల వర్షాన్ని కురిపించేందుకు మాటిమాటికీ విమానాలు పయనిస్తూనేవున్నాయి. యుద్ధరంగములో సైనిక వీరులను ఉత్సాహపరిచేందుకు సైనిక అధ్యక్షుడు అప్పుడప్పుడు ఈ విమానములో వెళ్ళి రావడం జరుగుతోంది. తన విధులను నిర్వహించడంలో ఆ సైనిక అధ్యక్షుడు ఏమాత్రం అశ్రద్ధ వహించడు.


'ముచ్చుముఖం', 'మిట్ట మీద నల్ల పిల్లి' అంటూ పలువిధాలైన పేర్లను అందుకున్న సదరు సైనిక అధ్యక్షుడు, పాతకాలపు మనిషి. ఎలాంటి కారణం లేకుండా తిడుతుంటాడు. వినోదభరితమైన శిక్షలను వేస్తుంటాడు. సైనిక వీరులు సంతోషంగా మాట్లాడుతుండటాన్ని చూస్తే, కొన్నిగంటలపాటు ఉపన్యాసాలు చేస్తుంటాడు. అతని ఉపన్యాసాలను వినడం కంటే యుద్ధములో చస్తేనే బాగుంటుందని పిస్తుంటుంది. 'ఈయనను యుద్ధరంగానికి పంపిస్తే, మన వీరులు భయపడిపోయి, శత్రు

అడవి రాజైన సింహం, ఒకరోజు అన్ని జంతువులను తన గుహకు పిలిపించింది. ''నాకు సలహాలను ఇచ్చేందుకు ఒక మంత్రి కావాలి. ఎవరిని నియమించుదామో చెప్పండి''అని అడిగింది.

అన్ని జంతువులు సమాలోచన జరిపి, మూడు జంతువులను ఎంపిక చేశాయి. అవి మూడు : ఎలుగుబంటు, నక్క మరియు కోతి. ''ఈ ముగ్గురిని నేను పరీక్షిస్తాను''అని చెప్పిన సింహం, సదరు మూడు జంతువులను పిలిపించింది. ఆ జంతువులు తనను సమీపించగానే, నోటిని బాగా తెరిచి ఆవులించింది. మాంసం తినే జంతువు అయినందువలన, దాని నోటి నుంచి చెడువాసన వచ్చింది. 'ముక్కు మూసుకుంటే రాజు తప్పుగా అనుకుంటాడేమో?!'అని సదరు మూడు జంతువులు ఎలాగోలా సంభాలించాయి.

''నా నోటినుంచి వస్తోన్న వాసన ఎలాగ ఉంది?''అని అడిగింది సింహం.

'నిజం చెబితే మంత్రి పదవి దొరకదు కదా!'అని భావించిన ఎలుగుబంటు ''ఈ విధంగా తీయనైన వాసనను ఇప్పటివరకు నేను ఎక్కడా శ్వాసించలేదు. మల్లెపువ్వు వాసన అని మనుషులు చెబుతుంటారే...అవిధమైన కమ్మని వాసన'' అని చెప్పింది. ''ఈవిధంగా కాకా పట్టే నిన్ను మంత్రిగా నియమిస్తే నాకే ప్రమాదం''అంటూ కోపంగా అరిచిన సింహం, ఒకే దెబ్బతో ఎలుగుబంటిని చంపేసింది.



ఎలుగుబంటి గతిని చూసిన నక్క, ''మిమ్మల్ని పొగిడేందుకు నేను అబద్ధాలను చెప్పను. మీరు నోరు మరీ గబ్బుకొడుతోంది''అని చెప్పింది. దానికి కూడ కోపగించుకున్న సింహం, ''ఎదుటివారి భావనలను అర్థం చేసుకోకుండా ఈ విధంగా కుండబద్దలు కొట్టేవారు మంత్రి వర్యునిగా బాధ్యతలను స్వీకరిస్తే, మన సమాజానికే ప్రమాదం''అంటూ దానిని కూడ చంపేసింది. జంతువులన్నీ భయముతో వణికి పోయాయి.

ఇప్పుడు కోతి వంతు. అది సింహం వైపుకు చూస్తూ, ''మీ నోటి నుంచి రాజులకే తగిన ఓవిధమైన వాసన వస్తోంది ప్రభూ! అయినప్పటికీ, మనుషులు ఉపయోగించినట్లుగా టూత్‌పేస్ట్, టూత్‌బ్రష్‌లను ఉపయోగిస్తే మంచిది''అని చెప్పింది. ఆ జవాబుతో అది మంత్రి పదవిని దక్కించుకుని సంతోషంతో గంతులు వేసింది.

**సమస్యలకు నిజమైన పరిష్కారాలను చెప్పగలిగినవారే జీవితంలో అభివృద్ధి చెందుతుంటారు.**

## ● కథా సమయం ● కథా సమయం ● కథా సమయం ● కథా సమయం

సైన్యంలో చేరిపోవచ్చు'అంటూ రక్షణశాఖ మంత్రివర్యులే హేళనలు చేసేంతటి కఠినాత్మునిగా పేరును సంపాయించుకున్నాడు.

అటువంటి వ్యక్తే ఈరోజు సంతోషంగా ఉన్నాడు. యుద్ధంలో వీరులు ముందుకు దూసుకెళ్తూ, శత్రుసైనికులను తరుమగొట్టారు. అందుకోసం పొగిడేందుకు వచ్చిన ఆయన, పలు వీరుల చేతులలో టేబ్లెట్ గణిని యంత్రాలు ఉండటాన్ని చూసి కోపగించుకున్నాడు. ఆ సైనిక వీరులకు ఏమని చెప్పాలో అర్థం కాలేదు.

ధైర్యవంతుడైన ఒక వీరుడు ఆయనను సమీపించి, ''శత్రుసైనికుల కదలికలను కనిపెట్టేందుకు వీటిని తీసుకొచ్చాం సార్! మెసేజ్‌లను పంపుతుంటాము. ఈ తెరపై వాళ్ళు దాన్ని చూసి జాగ్రత్తపడతారు''అని చెప్పాడు.

''ఓ...ఇది కూడ యుద్ధ పరికరమా? అయితే సరే''అని పలికిన ఆయన, ప్రక్కనున్న గుడారంలోని వీరులను ఆశ్చర్యపరిచేందుకు అకస్మాత్తుగా లోపలకు ప్రవేశించాడు. ఈయనను చూడటానికి ముందుగానే వాళ్ళందరూ లేచినిలబడి, సెల్యూట్‌చేశారు. సైనిక అధ్యక్షునికి ఏమీ అర్థంకాలేదు. మనం వస్తోన్న విషయం వీళ్ళకు ఎలా తెలిసింది? అనే సందిగ్ధతకు లోనైన అతనికి, ఒక వీరుని చేతిలోనున్న టేబ్లెట్ గణిని యంత్రపు తెర వివరణ ఇచ్చింది. 'ముచ్చుముఖం సైనిక అధ్యక్షుడు మీ గుడారంలోకి వస్తున్నాడు... పారాహుషార్!'అంటూ ఎవరో ఒక సైనికుడు పంపించిన మెసేజ్ అది. దానిని చూసిన సైనిక అధ్యక్షుడు కోపంతో రగిలిపోయాడు.

**ఇతరులను అంగీకరించనివారు పురోగతిని సాధించలేరు.**

# ఎప్పుడు పురోభివృద్ధి?

వృద్ధాప్యములో రోగపీడితులై ఆసుపత్రులలో చికిత్సలను పొందుతోన్న కొంత మందిని ప్రశ్నిస్తూ ఓ సర్వేక్షణ జరుపబడింది. 'మీ జీవితంలో దేనిని తలుచుకుంటూ, ఈ చివరి దశలో మీరు వ్యథ చెందుతున్నారు?' అనే ప్రశ్న సంధించబడింది.

వారిలో ఏ ఒక్కరూ కూడ తాము చేసిన పనులను తలుచుకుని బాధపడలేదు. చేయకుండా వదిలేసిన పనులను తలుచుకుంటూ వ్యథ చెందారు. ధైర్యంతో తమ యొక్క కలలను, ఆశయాలను నెరవేర్చుకోలేకపోయామనే వేదన వారిని పీడించింది. అయితే, వారు మరణాన్ని తలుచుకుంటూ భయపడలేదు. 'మనం అనుకున్నదానిని చేయకుండా, కోరుకున్న జీవితాన్ని జీవించకుండా మరణం అంచులకు చేరుకుంటున్నామే!?' అంటూ వేదన చెందారు.

'నేను మాత్రం, దీనిని అప్పుడు చేసివున్నట్లయితే...?', 'నాకొక అవకాశం దొరికివున్నట్లయితే...' అంటూ చివరి దశలో పడక కుర్చీలో కూర్చుని ఆలోచించడం కంటే, దానిని క్రియాత్మకంగా చేసి చూడటం మంచిది. మీరు ఒక కలను కంటే, దానిని సాధించగల ధైర్యసాహసాలని వశపరుచుకునేందుకు ప్రయత్నించండి. ఆ కల కాలగమనంలో కరిగిపోయేందుకు అనుమతించవద్దు. దానిని సాధించేంతవరకు నిరంతర కృషిని కొనసాగించండి.

'విమానంలో పయనించడం చాలా ప్రమాదకరమైన పయనం' అని పలువురు భావిస్తుంటారు. అయితే ఒక విమానం నేలపై ఉండిపోవడమే ప్రమాదకరం. మురికిపడుతుంటుంది. తుప్పు పడుతుంది. త్వరితంగా చెడిపోతుంది. చెన్నై నగరం వరదల తాకిడికి గురైనప్పుడు, విమానాశ్రయంలోనున్న పలు విమానాలు చెడిపోయాయి. అయితే ఆకాశంలో ఎగురుతోన్న విమానాలు చక్కగా ఉన్నాయి. ఎందుకంటే, అవి ఆకాశంలో ఎగిరేందుకే రూపొందించబడ్డాయి. ఆవిధంగా ఒక్కొక్క వ్యక్తి తన కలను నెరవేర్చుకునేందుకు సృష్టించబడ్డాడనే విషయం నిజం. ఆ యా కలలను నెరవేర్చుకోవాలి.

రాత్రిపూట ఇంట్లో చొరబడుతుండే దొంగలను తలుచుకుని భయపడుతుంటాము. అయితే, అంతకంటే గజదొంగ పగటిపూటే దొంగతనం చేస్తున్నాడు. ఆ గజదొంగ పేరు, అనుమానం. మీరు ఒక కలను మనస్సులో మోస్తున్నప్పుడు, 'ఇదేమీ సాధ్యం కాదు' అంటూ మిమ్మల్ని సందేహంతో నిలబెట్టి, ఆ కలను దొంగిలిస్తున్నాడు. అనుమానం అనేది ఒక వైరస్‌లాగ వ్యాపిస్తూ, పలువురి కలలను ధ్వంసం చేస్తుంటుంది.

మీ కల ఏమిటి? దానిని ఎలా సాధించడం? ఈ విషయాన్ని గురించి మీ మనస్సును ప్రశ్నించండి. అది తగిన జవాబును చెబుతుంది. నిరంతర పోరాటముతో, పలుమార్లు కిందపడి లేచినప్పుడే, కలను నిజం చేసుకునేందుకు కుదురుతుంది. ఉన్నత శిఖరాలను కఠినమైన మార్గాలలోనే చేరుకోవాలి.


పోరాటాలను, విమర్శలను ఎదుర్కోకుండా ఏ ఒక్కరూ పురోభివృద్ధిని సాధించలేరు. ఇదే ప్రపంచధోరణి. జీవితం అనేది సుఖదుఃఖాల సంకలనం. అందులో ఏ కష్టాన్ని మీరు ఎంపిక చేసుకోబోతున్నారు? శిఖరాన్ని చేరుకునే పయనములో ఎదురవుతుండే కష్టమా? లేక 'దీనిని చేయలేకపోయానే?' అంటూ అంత్యదశలో వేదనపడుతున్నప్పుడు ఎదురవుతుండే కష్టమా?

జీవితమనేది ఓ అందమైన బహుమతి. దానిని ఉన్నతంగా మార్చుకునేందుకు ప్రయత్నించండి. గతకాలంలోకి వెళ్ళి, మరలా కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు కుదరదు. అయితే, ఇప్పటికైనా మీ కలను వెంటాడితే, మీ జీవితంలో మార్పు అనేది సుసాధ్యం! ●




CLASSIC KURTHA
LOVED BY ALL
RAMRAJ
Littlestars
KURTA SET
RAMRAJ
COTTON


Culture India™
TRADITIONAL KURTA PYJAMA
A Product From
RAMRAJ©
SCAN QR CODE
FOR STORE LOCATION
Available at Ramraj Cotton Showrooms and All Leading Textile Shops | shop online @ www.ramrajcotton.in



Shirt
Created For
ALL SEASON
Crafted for comfort
LINEN PARK®
DHOTIS • SHIRTS • TROUSERS • FABRICS
by
RAMRAJ
AZ 6135




Available at Ramraj Cotton Showrooms and All Leading Textile Shops | shop online @ www.ramrajcotton.in

మీ ఇంటికే రావలెనా?
రావాలనుకుంటున్నారా?

# తేటతెలుపు

## చందాదారులుగా మారిపోండి!



'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కసంలాగ విరాజిల్లుతోంది.

**ఒక సంవత్సర చందా రూ.200**
**రెండు సంవత్సరాల చందా రూ.380**

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

**VENMAII**
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

**చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :**
**ఫోన్ :**
**0421–4304106, 98422 74137**

## ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay
Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

**బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii**
**A/C No: 1809135000000299**
**Karur Vysya Bank,Tirupur SR Nagar Branch**
**IFSC Code: KVBL0001809.**



## విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు

(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |



## సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు

(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

| ఒక సంవత్సర చందా : | రెండు సంవత్సరాల చందా : |
|---|---|
| రూ. ~~200~~ రూ.125 మాత్రమే. | రూ. ~~380~~ రూ.250 మాత్రమే. |

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
**ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.**

# ఉన్నతిని అర్థం చేసుకోండి!



తోటలోనున్న గులాబీచెట్టుకు ఓ అందమైన గులాబీపువ్వు పూసింది. దాని యొక్క అందం, అక్కడున్న మొక్కలు, చెట్లనుఆకర్షించింది.''నేను,నీఅంతటిఅందంగాలేనుగా?''అంటూ అక్కడున్న ఓ వేపచెట్టు నిట్టూర్పును విడిచింది. ఫలితంగా గర్వం నెత్తికెక్కించుకున్న గులాబీచెట్టు ''ఈ తోటలో నా అంతటి అందంతో ఎవ్వరూ లేరు''అని చెప్పింది.

ప్రక్కనున్న ప్రొద్దుతిరుగుడు పువ్వుల చెట్టు, దాని మాటలను ఖండించింది.''ఇక్కడున్నవాళ్ళందరూఅందమైనవారే!వారిలోనువ్వొక దానివి, అంతే!''అని చెప్పింది. అయితే గులాబీచెట్టు ఆ మాటలను చెవికెక్కించుకోలేదు. దూరంగానున్న నాగజెముడును చూపిస్తూ, ''దానిని చూడండి...ఒళ్ళంతా ముళ్ళతో ఎంతటి అవలక్షణాలతో కనబడుతోందో చూశారా? దానిని అందం అంటున్నారు''అంటూ ప్రొద్దుతిరుగుడుపువ్వుల చెట్టును తిట్టింది. అంతటితో ఆగకుండా, నాగజెముడును ఎగతాళి చేస్తూనేవుంది. అయితే నాగజెముడు, దాని మాటలను పట్టించుకోలేదు. ''ఆ భగవంతుడు దేనినైనా ఓ కారణం తోనే పుట్టిస్తాడు''అని జవాబిచ్చింది.

ఎండాకాలం వచ్చింది. అన్ని చెట్లు, మొక్కలు నీరు దొరక్క అల్లాడి పోసాగాయి. నాగజెముడు మొక్కను పక్షులు ముక్కులతో పొడుస్తూ ఉండటాన్ని గులాబీచెట్టు చూసింది. ఆ విషయాన్ని గురించి ప్రొద్దు తిరుగుడుపువ్వుల చెట్టును అడిగింది. ''నాగజెముడు కాండాలలో నీరు ఎక్కువగా ఉంటుంది. ఆ నీటిని త్రాగి, దాహాన్ని తీర్చుకుంటున్నాయి ఆ పక్షులు. మండుటెండలలో నాగజెముడు మాత్రమే పక్షుల కళ్ళకు అందంగా కనిపిస్తుంటుంది''అని జవాబిచ్చింది ప్రొద్దుతిరుగుడు పువ్వుల చెట్టు.

అందరూ ఏదో ఒకవిధంగా ఉన్నతులేననే విషయాన్ని గులాబీ చెట్టు అర్థం చేసుకుంది. మీ ఉన్నతిని మీరు గ్రహించి కార్యనిర్వహణ చేయడం ఎలాగ?

● ఉన్నతస్థాయిలోనున్న కొంతమందిని చూసి, ''ఎంతటి వేగ ముతో జీవితంలో ఉన్నత శిఖరాన్ని చేరుకున్నారు?''అని ఆశ్చర్యపడు తుంటాము. అయితే, ఆ స్థానాన్ని చేరుకునేందుకు సదరు వ్యక్తులు ఎంతోకాలంపాటు చేసిన కఠోరశ్రమను గురించి మనం పట్టించు కోము. రన్‌వేలో పరుగులు పెడుతుండే విమానం, నిముషాలలో పైకి ఎగిరి ఆకాశంలోకి చేరుకుని ఉన్నతస్థాయి చేరుకునే విధముగా, మనుషుల ఉన్నతి ఏమంత సులభం కాదు. అది ఒక్కొక్క మెట్టుగా ఏర్పడు తుంటుంది. సహనంతో వేచి యుండాలి.



● 'నిద్రలో కనేది కలకాదు, మిమ్ములను నిద్రపోనీయకుండా చేసేదే కల'అని చెప్పారు అబ్దుల్ కలామ్. మీరు జీవితంలో ఏ ఉన్నతిని

అందుకోవాలనుకుంటున్నారో, దానిని మీ మనస్సులో బలంగా ముద్రించుకోండి. అది మీ కలలాగ మారిపోయి, మిమ్ములను ముందుకు నడిపిస్తుంటుంది. ఒక యుద్ధం చేస్తున్నప్పుడు నెపోలియన్ ఛాతీభాగంలోకి ఒక గుండు దూసుకెళ్ళింది. వైద్యులు శస్త్రచికిత్సను చేసి, ఆయన ఛాతీలోనున్న గుండును తొలగించారు. అప్పుడు నెపోలియన్ ఆ వైద్యునితో, ''మీరు ఇంకొంచెం లోపలకు కోసినట్లయితే, నా హృదయాన్ని చూసి వుండేవారు. అక్కడ నేను చూస్తోన్న ఫ్రెంచ్ సామ్రాజ్యాన్ని మీరు కూడ చూసివుండొచ్చు''అని చెప్పాడట. ఆవిధంగా మీలో కూడ అటువంటి లక్ష్యం ఒకటి ఉండాలి.





● మీరు ఏ ఉన్నతిని పొందాలనుకుంటున్నారో, దానిలాగానే మారిపోండి. 'జూలియస్ సీజర్'అనే హాలీవుడ్ చలనచిత్రంలో ప్రముఖ నటి ఎలిజబెత్ టేలర్ క్లియోపాత్రగా నటించింది. ఆమెను క్లియోపాత్రలాగ చూపించేందుకు కొన్ని లక్షల విలువైన బంగారు, వజ్రవైఢూర్య నగలను అలంకరింపజేశారు. ''ఎందుకు ఇంతటి ఖరీదైన నగలు? సాధారణమైన నగలే చాలుగా? చలనచిత్రంలో ఈ విషయం తెలుస్తుందా?'' అంటూ కొంతమంది ప్రశ్నించారు. అందుకు సదరు చలనచిత్ర దర్శకుడు, ''చలనచిత్రాన్ని చూసే ప్రేక్షకులకు ఈ విషయాన్ని గురించి తెలియకపోయినా ఫర్వాలేదు. కానీ, ఎలిజబెత్ టేలర్‌కు వీటి విలువ తెలుస్తుంది కదా! అప్పుడే ఆ పాత్ర యొక్క ఉన్నతిని గ్రహించి నటిస్తారు''అని చెప్పాడట. ఆ విధంగా మీ యొక్క ఉన్నతిని అర్థం చేసుకోండి.



● చాలామంది 'ఈ జీవితానికి ఈమాత్రం పని చేస్తే చాలు' అని భావిస్తుంటారు. ఈవిధంగా తమను తామే తక్కువ చేసుకుంటుంటారు. జీతం తక్కువగా ఉన్నప్పటికీ, మన పనిలో నాణ్యత తగ్గిపోకూడదు. ప్రతిభాపాటవాలతో దానిని ఉన్నతంగానే చేయాలి. ఏ.ఆర్.రెహమాన్ ప్రారంభకాలంలో వాణిజ్య ప్రకటనలకు నేపథ్య సంగీతాన్ని అందిస్తుండేవాడు. ఆయనలో చలనచిత్రాల పట్ల ఓ కల ఉండేది. కానీ, 'వాణిజ్య ప్రకటనలకు ఇది చాలు'అనుకుని అంటీఅంటనట్లుగా సంగీతాన్ని అందించకుండా, అత్యంత శ్రద్ధాభక్తులతో ఆ యా పనులను ముగిస్తుండేవాడు. ఆ పద్ధతే ఆయనకు చలనచిత్రాలకు సంగీతాన్ని అందించేందుకైన తలుపులను తెరిచింది. వజ్రం గురించిన విలువ, దానిని గురించి తెలిసినవారికే అర్థమవుతుంటుంది. మిగతావారికి అదొక రాయి.

● 'ఈ తీరానికి ఆ తీరం పచ్చనిది'అంటూ ఎప్పుడూ ఏదో ఒక అవకాశాన్ని వెదుక్కుంటూ ఉండిపోవద్దు. ఆవిధంగా మీరు ఉన్నట్లయితే, సగం బావి త్రవ్విన వ్యక్తిగా ఇతరుల దృష్టికి కనబడుతుంటారు. ఉన్నచోట దాగున్న అవకాశాలను చక్కగా ఉపయోగించుకోండి. మనం విరక్తి భావనతో చేస్తోన్న పనిని, ఒక అవకాశంలాగ స్వీకరించి, జీవితంలో ఉన్నతశిఖరాలకు చేరుకున్నవారు ఎందరో ఉన్నారు. ఆవిధంగా అవకాశాలను ఉపయోగించుకోకుండా, 'నేను ఎంతగా ఎదిగి ఉండాల్సిందో తెలుసా?'అని గొణుక్కుంటూ ఉండిపోవద్దు. ఉన్నతిని పొందడమనేది తాజ్‌మహల్ వంటిది. ఆ తాజ్‌మహల్ 'ఎంత అందంగా ఉన్నదో కదా!' అంటూ అందరూ ఆశ్చర్యపడిపోతుంటారు. కానీ, దానిని నిర్మించి, పరామర్శించడం ఎంతటి కష్టమనేది దానిని నిర్మించినవారికే తెలుసు. ●

# ఉన్నత సూక్తులు

■ మీరు ఇష్టపడి చేస్తుండే ఒక పని, ఎప్పటికైనా మీకు ఉన్నతిని కల్పిస్తుంటుంది.

■ ఏది అత్యంతావశ్యకమని తీర్మానించే మనస్సు, దారి చూపించే తెలివితేటలు, పనిని చేసి ముగించే నిరంతర కృషి...ఈ మూడు ఉన్నతిని కల్పిస్తుంటాయి.

■ ఈ వసతిసౌకర్యాలు చాలని తృప్తిపడవచ్చు. కానీ, ఈ ప్రతిభ చాలనుకుంటూ తృప్తి చెందవద్దు.

■ ఈరోజు మీరు చేస్తోన్న ఏ ఒక్క పని అయినప్పటికీ, మీ యొక్క రేపటి జీవితాన్ని మెరుగుపరిచేదిగా ఉండాలి.

■ ప్రతిభతో కృషి చేస్తుండేవారు ఉన్నత శిఖరాలను చేరుకోవడాన్ని ఏ ఒక్కరూ అడ్డుకోలేరు.

■ ఎటువంటి పరిస్థితులనైనా అనుకూలంగా మార్చేసుకుంటుండే వారికి జీవితంలో పురోగతిని సాధించడమనేది పెద్ద విషయం కాదు.

■ అదృష్టం మన తలుపులను నెట్టుకుంటూ రాదన్నది నిజం. దాని కుడిచేయి నిరంతర కృషి, ఎడమచేయి పొదుపు.

■ అవకాశాలనేవి సూర్యోదయం వంటివి. ఎక్కువకాలంపాటు వేచియుంటే, మీరు దానిని కోల్పోతుంటారు.

# మనసారా వెదకండి ఉన్నతి!



మనం మనసారా ఊహించుకోవడం కంటే, ఉన్నతమైన చోటులను చేరుకోగల బలిమి మనలో ఉంది. దానిని అర్థం చేసుకోకుండా, 'దీనిని చేయడమే పెద్ద విషయం'అంటూ తృప్తి చెందకూడదు. ఉన్నతమైన లక్ష్యాలనే తీర్మానించుకోవాలి. సదరు ఉన్నతిని చేరుకోలేకపోయినప్పటికీ, ఆవిధంగా ఆలోచించడాన్ని వదిలేయకూడదు. ఉన్నతమైన ఆలోచనలతో కూడిన మనస్సే, మనిషికి అపరిమితమైన బలం. మనస్సును బలంగా ఉంచుకునేందుకు మొదటి మార్గం, ఉన్నతమైన ఆలోచనలను కలిగివుండటమే.

మంచి పనులకు, పెద్ద పెద్ద సాధనలకు శ్రీకారంగా ఉంటుండేది 'అనుకున్నది జరుగుతుంది'అనే నమ్మకంతో ఉంటుండే ఉన్నతమైన భావనలే! పలువురు సాధకులు ఈవిధమైన ఆశావహదృక్పథంతోనే విజయశిఖరాలను చేరుకుంటున్నారు. మనస్సులో ఉన్నతమైన భావనలు తలెత్తకుండా ఉండటానికి వెనుక మూడు కారణాలు ఉన్నాయి. అవి : భయం, సందిగ్ధత, ఆత్మన్యూనతభావం.

## భయం

తమ గురించిన అభద్రతాభావంతో ఉంటుండేవారిని భయం పట్టిపీడిస్తుంటుంది. అప్పుల సమస్యలతో నానా ఇబ్బందులు పడుతోన్న ఒకతను, 'ఇకమీదట ప్రాణంతో ఉండటమే తప్పు'అని భావించి ఆత్మహత్య చేసుకునేందుకు నిర్ణయించుకున్నాడు. కత్తి, ఉరితాడు, విషం అంటూ అన్నింటిని ముందు పెట్టుకుని, 'వీటిలో దేనిని ఎంపిక చేసుకుందాం?'అని ఆలోచించసాగాడు. అప్పుడే అటుగా వచ్చిన అతని కుమారుడు, ''నాన్నా! చచ్చేందుకు ఇన్ని మార్గాలున్నప్పుడు, బ్రతికేందుకు ఒక్కమార్గం కూడ ఉండదా?''అని ప్రశ్నించాడట.

పరిస్థితులను ఒక కారణంగా చూపిస్తూ, లేక విధిరాతను కారణముగా చూపిస్తోన్న మనుషులు, ఆ సమయానికి సమస్యల నుంచి బయటపడేందుకు ఆత్మహత్య చేసుకునేందుకు కూడ వెనుకాడటంలేదు. ఇది తప్పు. కాస్తంత ఆలోచించి, సమస్య యొక్క మూలాన్ని కనిపెట్టి, దానిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తుండేవారే భయం నుంచి విడుదలను పొందుతుంటారు. గతంలో ఎప్పుడో, ఎక్కడో వినిన 'స్ట్రెస్' అనే పదాన్నే దైనందిన సంభాషణలలో అప్పుడప్పుడు వింటున్నాం. తమ జీవితంలో ఎదురయ్యే కాస్తంత ఆలస్యం, చిన్న చిన్న సమస్యలు, చిన్న చిన్న అపజయాలను కూడ తట్టుకోలేని విధంగా పలువురు ఉన్నారు. ఈవిధమైన నిరాశావహమైన భావనలే వారిలో మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయి. ఎప్పుడూ ఏదో ఒక పనిలో మునిగిపోతుండేవారిని మానసిక ఒత్తిడి ఎటువంటి ఇబ్బంది పెట్టదు. వారు ఉన్నతిని సులభంగా అందుకుంటుంటారు.

## సందిగ్ధత

మనుషులను చూసేందుకు సందిగ్ధత, మాట్లాడేందుకు సందిగ్ధత, కార్యనిర్వహణలో సందిగ్ధత, నిర్ణయాలను తీసుకోవడములో సందిగ్ధత, ప్రశ్నించడంలో సందిగ్ధత అంటూ సందిగ్ధతలే పలువురిని వెనుకడుగు వేసేవిధంగా చేస్తుంటాయి. సందిగ్ధతతో ఒకేచోట నిలిచిపోవడం వలన ఎటువంటి అభివృద్ధి ఉండదు. కాబట్టి ఏ ఒక్కరూ సందిగ్ధతతో స్తబ్దంగా నిలిచిపోకూడదు.

కొన్ని తలుపులు తట్టితేనే తెరుచుకుంటాయి. కొన్ని తలుపులు నెడితే తెరుచుకుంటాయి. ఇంకొన్ని బలమైన ఇనుము తలుపులను గట్టిగా మోదినప్పుడే తెరుచుకుంటుంటాయి. ఆ తలుపులను మొరటుతనంతో తెరిచేందుకు ప్రయత్నించకూడదు. మెదడును ఉపయోగించాలి. ఎటువంటి అవకాశమనే తలుపునైనా మన తెలివితేటలతో తెరువవచ్చు. మనలోనున్న సందిగ్ధతను ఆశావహదృక్పథాలే తరుమగొడుతుంటాయి. మన మనస్సు మనకు ఆదరణగా ఉన్నప్పుడు, మన అభివృద్ధికి అడ్డంకిగా ఎవరు నిలువగలరు? మన ఉన్నతిని ఎవరు అడ్డుకోగలరు?



ఆ విద్యార్థి పేరు, బిల్ క్లింటన్.

ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన బిల్ క్లింటన్, తను పుట్టిన రెండు నెలలలో తండ్రిని కోల్పోయాడు. తనను దత్తత తీసుకున్న ఓ త్రాగుబోతు తండ్రి పర్యవేక్షణలో పెరిగిన క్లింటన్, తన స్వయంకృషితో, నిరంతర కృషితో ఉత్తమ విద్యార్థిగా పేరును సంపాయించుకున్నాడు. అప్పుడు అమెరికాలో 98 మంది ఉత్తమ విద్యార్థినీవిద్యార్థులకు శ్వేతభవనంలో విందు ఏర్పాటు చేయ బడింది. ఆ విందు సందర్భంగా పైన పేర్కొన్న అపురూపమైన సంభవం జరిగింది.

క్లింటన్, 'ఇది మనవల్ల కుదురుతుందా?'అని ఆలోచించ లేదు. 'మన వలన ఖచ్చితంగా కుదురుతుంది'అని తీర్మానించు కున్నాడు. ఆ భావనే ఆయన అనుకున్న ఉన్నతికి, ఆయనను తీసుకెళ్ళి కూర్చోబెట్టింది.

## ఆత్మన్యూనత భావం

అన్ని పరీక్షల గదులలో, అన్నివిధాలైన ముఖాముఖిలలో, అన్ని రకాలైన పందేలలో 'నావల్ల కుదురుతుందా?'అని భావిస్తుండే పలు వురిని మనం చూస్తుంటాము. లేకపోతే ఆ పలువురిలో మనం కూడ ఒకరిగా ఉండొచ్చు. పోటీ జరుగుతోన్న ప్రదేశానికి ఎప్పుడైతే మనం చేరుకున్నామో, అప్పుడే 'పోటీకి సిద్ధమయ్యాం' అని అర్థం. జీవిత ములో సిద్ధపడ్డామని నిర్ణయించుకున్న ఒకతను, అందులో విజయాన్ని ఏవిధంగా అందుకోవాలని ఆలోచించాలి. 'మనం జయించగలమా?' అనుకుంటూ ఆలోచనలో మునిగిపోకూడదు. ఎందుకంటే, విజయం యొక్క మొదటి సగం, ఆ పోటీలో పాల్గొనడములోనే ఉంది. ఆ పోటీలో పాల్గొన్నప్పుడు మనకు తెలియకుండానే, మనం విజయం దిశలో దూసుకుపోవడం జరుగుతుంటుంది.

ఒకసారి అమెరికాలోని శ్వేతభవనంలో అప్పటి అధ్యక్షుడు కెన్నెడిని కొంతమంది కళాశాల విద్యార్థినీవిద్యార్థులు కలుసుకున్నారు. అధ్య క్షునితో కరచాలనం చేసేందుకు వాళ్ళందరూ వరుసలో నిలబడ్డారు. వాళ్ళందరూ కెన్నెడివైపు ఆశ్చర్యంగా, కాస్తంత భయంగా చూడ సాగారు. అయితే ఆ వరుసలోనున్న ఒక విద్యార్థి మాత్రం ఎటువంటి ఆశ్చర్యం, భయం లేకుండా ఉత్సాహంతో నిలబడివున్నాడు. తన వంతు వచ్చినప్పుడు, చక్కగా కరచాలనం చేశాడు. 'ఆ కరచాలనం తన జీవితాన్నే మార్చివేయబోతోంది'అనే విషయాన్ని అతను అప్పుడే గ్రహించాడు. కెన్నెడితో, "ఏదో ఒకరోజున మీ స్థానంలో, మీరు చేస్తున్న పనులను నేను కొనసాగిస్తాను"అని చెప్పాడు ఆ విద్యార్థి. అంటే, 'మీరు ప్రస్తుతం బాధ్యతలు వహిస్తోన్న అమెరికన్ అధ్యక్ష పదవిని నేను కూడ ఒకరోజు స్వీకరించబోతున్నాను'అని చెప్పాడు. ఆవిధంగా చెప్పిన విద్యార్థే అనంతరకాలంలో ఎనిమిది సంవత్సరాల పాటు అమెరికా అధ్యక్షునిగా పదవీబాధ్యతలను నిర్వహించాడు.



'చందమామను అందుకునేందుకు ప్రయత్నించేవాడు, కనీసం చెట్టు శిఖరాగ్రంలోనున్న కొమ్మను అయినా తాకుతాడు'అనే సామెత ఒకటి ఉంది. ఆవిధంగా స్పష్టతలేని లక్ష్యాన్ని పెట్టుకోవద్దు. 'నువ్వు ఎలా ఉండాలని అనుకుంటున్నావో, ఆవిధంగానే మారిపోతావు' అని స్వామి వివేకానంద చెప్పిన సూక్తిని గుర్తుపెట్టుకోండి.

అవును, మన భావనలకు అత్యంత శక్తి ఉంది. అదొక పెద్ద నిప్పు వంటిది. అది నిప్పుగా రగిలి మండుతున్నప్పుడు, మనం చేరాలనుకునే లక్ష్యాన్ని చేరుకుంటాము. మనం చేయవలసినది, ఆ నిప్పు ఆరిపోకుండా చేయవలసిన నిరంతర కృషే! మనస్సును మంచి భావనలతో నింపితే, ఉన్నతిని పొందగలమనేది నిజం. ఉన్నతిని పొందేందుకు ఈవిధమైన మంచి భావనలతో, తగిన కృషిని చేస్తూ పురోగమించాలి. మన మనస్సులో ఈవిధమైన స్పష్టత ఉంటే, మన పురోగతిని ఏదీ అడ్డుకోలేదు. ●

## అతి పెద్ద గోడ!

మీలో ఉన్నతస్థితిని పెంచుకోవడం ఎలాగ? ప్రసిద్ధి చెందిన హాలీవుడ్ నటుడు విల్ స్మిత్, తమ జీవితంలో ఎదురైన ఒక సంఘటన ద్వారా దానిని అవగతం చేస్తున్నాడు.

విల్ స్మిత్, అతని తమ్ముడు పాఠశాలలో చదువుకుంటున్న సమయం. వారి తండ్రి ఒక బేకరీని నడుపుతుండేవాడు. బేకరీకి బయట రక్షణకోసం ఓ పెద్ద గోడ ఉంది. అది అక్కడక్కడ విరిగిపోవడంతో, దానిని కొత్తగా నిర్మించేందుకు విల్ స్మిత్ తండ్రి నిర్ణయించాడు. పని మనుషులను పిలిపించి, ఆ గోడను కూలగొట్టి, తొలగించిన విల్ స్మిత్ నాన్నగారు, తమ ఇద్దరు కుమారులను పిలిచి, ''ఆచోట అంతకు ముందువున్నవిధంగా కొత్తగా గోడను కట్టండి''అని చెప్పాడు.

విల్ స్మిత్‌కు ఆశ్చర్యం. గోడ కట్టడమంటే ఏమిటో తమకు తెలియదు. అంతకుముందు ఎవరైనా గోడ కట్టడాన్ని కూడ తను చూడలేదు. ''మావల్ల కాదు''అంటూ ఎన్నోసార్లు చెప్పి చూశారు.

''అదేం కుదరదు. దానిని మీరే కట్టాలి''అంటూ దృఢనిశ్చయంతో చెప్పాడు వాళ్ళ తండ్రి.

ఎక్కడెక్కడో చూసి, కొన్ని విషయాలను నేర్చుకుని, మరుసటిరోజు గోడను కట్టడాన్ని మొదలుపెట్టారు విల్ స్మిత్ మరియు అతని తమ్ముడు. పునాదిని త్రవ్వి, అక్కడ్నుంచి పనిని మొదలుపెట్టి, వారాంతంలో సిమెంట్‌ను కలిపి, ఒక్కొక్క రాయిగా పేర్చుకుంటూ మెల్ల మెల్లగా గోడను కట్టడం మొదలుపెట్టారు. ఆ తరువాత గోడపై నీళ్ళను చిలుకరిస్తూ, దానిని గట్టిపరచడం జరిగింది. కొంచెం కొంచెంగా ఆ గోడ పైకి నిర్మించబడింది. తద్వారా వాళ్ళ మనస్సులలో అపరిమితమైన ఆత్మవిశ్వాసం. ఉత్సాహంతో నిరంతర కృషిని చేశారు. చిన్న పిల్లలు చేస్తోన్న ఆ పనిని చూసి, అందరూ వాళ్ళను ఉత్సాహపరుస్తుండటంతో ఆ పని మరింత వేగవంతంగా జరిగింది.

మొదలుపెట్టిన ఒకటిన్నర సంవత్సరం తదనంతరం, చివరి ఇటుకరాయిని పెట్టి, సిమెంట్ పూస్తూ, ఆ గోడ పనిని పూర్తి చేశారు. తండ్రి బేకరీ నుంచి బయటకు వచ్చి చూశాడు. తను అనుకున్నదానికంటే గోడ పటిష్ఠంగా నిర్మించబడినట్లుగా భావించాడు. విల్ స్మిత్ దగ్గరకు వచ్చి, ''ఏ పనినైనా చేయడానికి ముందు, 'ఇది నావల్ల కాదు'అని అనుకోవద్దు''అని చెప్పి, బేకరీ లోపలకు వెళ్ళిపోయాడు.

## మూడువిధాలైన ఉన్నతి!

❖ కొంతమంది పుట్టుకతోనే ఇతరులకంటే గొప్ప ప్రతిభావంతులుగా ఉంటుంటారు. ఒక ప్రత్యేకించిన విషయంలో మిగతావారికంటే అధికమైన జ్ఞానసంపదను కలిగివుంటారు. యువప్రాయంలోనే సంగీత విద్వాంసుడైన మోసార్ట్, చిత్రకారుడు పికాసో, పరిశోధనలు చేసిన ఐన్‌స్టీన్ వంటివారు పుట్టుకతోనే ప్రతిభావంతుల వర్గానికి చెందినవారు. తాము దేనిని అత్యుత్తమంగా చేయగలమనే విషయాన్ని యువప్రాయంలోనే తెలుసుకుని, అందులో తమ ప్రతిభాపాటవాలను మెరుగుపరుచుకుని ఉన్నతస్థానాన్ని చేరుకుంటుంటారు.

❖ కొంతమంది ఈవిధంగా పుట్టుకతోనే మేధావులుగా వరాన్ని పొంది పుట్టడంలేదు. అయితే, తమ ప్రతిభతో, ఏదో ఒకదానిని రూపొందించి సాధనలు చేస్తున్నారు. స్టీవ్‌జాబ్స్, బిల్‌గేట్స్‌తో మొదలై తమ ప్రయత్నంతో చిన్నచిన్న సంస్థలను ప్రారంభించి, సాధనలు చేసినవారు ఈ రకానికి చెందినవారు.

❖ కొంతమంది పుట్టుకతోనే మేధావులుగా పుట్టడం లేదు. తమలోనున్న ప్రతిభతో సులభంగా సాధించడం కూడ వారికి కష్టసాధ్యంగానే ఉంటోంది. ఎంతో పెద్ద పోరాటంతో, ఎన్నెన్నో అపజయాలను ఎదుర్కొని, కిందపడి పోయిన తరువాతే, మెల్లగా పైకి లేచి, అభివృద్ధి పథాన్ని చేరుకుంటుంటారు. అబ్రహం లింకన్, మహాత్మాగాంధీతో మొదలై ప్రస్తుత ప్రపంచంలో అత్యంత ధనవంతుడైన ఎలాన్ మస్క్ వరకు ఈ రకానికి చెందినవారే.

ఈ మూడు రకాలలో ఏదో ఒక రకంగా ఉన్నతిని చేరుకోగల ప్రతిభ మీలో ఉన్నది. దానిని తెలుసుకుని, సరైన దిశలో పయనించడమే మీ యొక్క పని.





ఆ అనుభవంతో నేర్చుకున్న పాఠాన్ని ఆ తదనంతరకాలంలో విల్ స్మిత్ వివరించాడు. ''ఆ కాలంలో నేను 'నాకు ఏమీ తెలియదు. గోడను దారుణంగా కడతాను' అనే భావనతో మొదలుపెట్టలేదు. 'ఒక పెద్దగోడను, ఏ ఒక్కరూ ఇంతవరకు నిర్మించని విధంగా చాలా బాగా నిర్మించబోతున్నాను' అని కూడ భావించలేదు. ఒక్కొక్క రాయిని పెడుతున్నప్పుడు, 'దీనిని ఎంత ఖచ్చితంగా పెట్టాల్సి వుంటుందో, ఆ స్థాయికి ఖచ్చితంగా పెడతాను' అని మాత్రం అనుకుంటూ ఉండేవాడిని. ఒక్కొక్కరోజు, ఒక్కొక్క రాయిని పెడుతున్నప్పుడు, ఈ విధంగా భావిస్తూ పని చేయడం వలన గోడను చక్కగా నిర్మించగలిగాను.''

ఉద్యోగం, పరిశ్రమ, వ్యాపారం, జీవితం, బంధురికాలను కీర్తించడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అంటూ ఏ విషయానికి సంబంధించి, 'ఇప్పటివరకు ఈ ప్రపంచంలో ఏ ఒక్కరూ చేయలేనివిధంగా అత్యుత్తమంగా చేయబోతున్నాను' అని కూడ భావించవద్దు. 'ఈరోజు, ఈక్షణంలో చేస్తున్న పనిని అత్యుత్తమంగా చేస్తాను' అని భావించండి. ఆ భావనే మీకు బలాన్ని అందిస్తుంటుంది.

ఒక్కొక్క రాయిని ఖచ్చితంగా పెట్టినప్పుడు, గట్టిదైన ఓ గోడ ఏర్పడినట్లుగా, ఒక్కొక్క నిముషాన్ని అత్యుత్తమంగా వినియోగించుకుంటే, మీరు కూడ ఉన్నతిని పొందగలరు.


## ఉన్నతిని పొందేందుకు నాలుగు మార్గాలు!

❖ ఏదో ఒక రంగంలో లేక మీరు సాధించాలనుకుంటున్న రంగంలో, జీరో నుంచి హీరోగా ఎదిగిన మనుషుల జీవిత చరిత్రలను చదవండి. వీలైతే అటువంటి విజయసాధకులతో మాట్లాడండి. వారు ఏవిధంగా ఉన్నతిని సాధించారనే విషయం ఆ సంభాషణలో దాగివుంటుంది. అది మీకు మార్గదర్శకం. మీ పురోగతికి పునాది వంటిది.

❖ క్రీడాకారులకు మంచి శిక్షకుడు ఉన్నట్లుగా, ఉన్నతిని పొందిన కొంత మంది మంచి సలహాదారులు దొరుకుతుంటారు. అటువంటి సలహాదారులను వెదికి పట్టుకుని మీకు మార్గదర్శకులుగా ఉండేందుకు అభ్యర్థించండి.

❖ విజయాన్ని సాధించినవారి యొక్క వ్యూహాలను బాగా పరిశీలించి, వారు ఏవిధంగా విజయాలను అందుకున్నారనే విషయాలను గురించి కొంతమంది పుస్తకాలను వ్రాశారు. వీడియోలలో వారి ఉపన్యాసాలు దొరుకుతుంటాయి. జీవితంలో ఉన్నతిని పొందేందుకు ఏ యే లక్షణాలు కావాలనే విషయాలను వాటి నుంచి పాఠాలుగా స్వీకరించవచ్చు.

❖ దేనినైనా అందుకునేందుకు ఒక ధరను చెల్లించాల్సి వుంటుంది. త్యాగాలు చేయకుండా ఉన్నతిని పొందేందుకు కుదరదు. మన వినోద కాలక్షేపాలు, బంధురికాల కోసం ఖర్చు చేస్తుండే సమయం అంటూ ఎన్నింటినో త్యాగం చేయాల్సివుంటుంది. గొప్ప గొప్ప ఉన్నతమైన లక్ష్యాలను చేరుకునేందుకు ఎన్నో త్యాగాలను చేయాల్సివుంటుంది. ఆ విషయాన్ని అర్థం చేసుకున్నవారికి విజయాలకు సంబంధించిన తలుపులు తెరుచుకుంటాయి. ●






**ఉన్నతి అనేది ఒక వ్యక్తిలో మొలకెత్తాలి. అది మొలకెత్తి, చిన్న చెట్టుగా పెరుగుతున్నప్పుడు, ఈ సమాజం దానికి నీరు పోస్తూ ఉంటుంది. ఎరువు వేస్తుంటుంది. ఒక వ్యక్తి యొక్క ఉన్నతమైన భావనను ఈ సమాజం వృద్ధి చేస్తుంటుంది. అందరూ ఈవిధంగా ఉంటే, సమాజం అభివృద్ధి చెందుతుంది. చిన్న వయస్సులోనే పిల్లల మనస్సులలో ఉన్నతమైన భావనలను ఏర్పరిస్తే, వారి యొక్క జీవితాన్ని గురించి ప్రశాంతంగా ఉండొచ్చు. పిల్లల మనస్సులలో ఉన్నతమైన భావనలను మొలకెత్తించడం ఎలాగ?!**

- **మంచి ఉదాహణగా ఉండండి :** పేదరికంలో ఉన్నప్పటికీ, ఒక దంపతులు వేసవికాలంలో ఒక కుండలో మజ్జిగను కలిపి, తమ ఇంటి ముందు పెట్టి, వీధిలో వెళ్తోన్నవారికి అందివ్వడాన్ని అలవాటుగా మార్చుకున్నారు. వాళ్ళ యొక్క పిల్లలు, ''ఈవిధంగా చేసినందువల్ల ఏం ప్రయోజనం?''అని అడిగారు. అందుకు ఆ తల్లిదండ్రులు, ''మనకు ఇది ఎక్కడైనా దొరుకుతుంది''అని జవాబిచ్చారు. ఆ జవాబు పిల్లలకు అర్థం కాలేదు. ఒకసారి ఆ పిల్లలు పాఠశాల నుంచి తిరిగివస్తున్నప్పుడు, వారి యొక్క పాఠశాల బస్సు చెడిపోయింది. వేరేమార్గం లేక చాలాదూరం నడుచుకుంటూ ఇంటికి బయలుదేరారు. ఫలితంగా విపరీతమైన దాహం వేసింది. అప్పుడు అక్కడొక ముసలావిడ ఓ చెట్టు క్రింద కూర్చుని వచ్చేపోయేవాళ్ళకు ఉచితముగా మజ్జిగను అందించసాగింది. ఈ పిల్లలు కూడ మజ్జిగను స్వీకరించి, త్రాగారు. వారు ఆ మజ్జిగను త్రాగుతున్నప్పుడు, తమ తల్లిదండ్రులు చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి. 'అది చేయకూడదు...ఇది చేయవచ్చు...'అంటూ బోధనలు చేయడంకంటే, తమ చేతల ద్వారా పిల్లలకు మంచి ఉదాహరణలుగా ఉండేందుకు ప్రయత్నించాలి. పిల్లలు ఉన్నత భావాలతో పెరగాలంటే, పెద్దలు కూడ ఆవిధమైన పద్ధతులను పాటిస్తూ, జీవిస్తూ చూపించాలి.

- **గౌరవించడాన్ని నేర్పించండి :** వసతి సౌకర్యాలు, అంతస్తులను చూస్తూ పిల్లలముందు ఇతరులను గురించి ఎగుడుదిగుడుగా మాట్లాడవద్దు. పాఠశాల యూనిఫాంను ఎందుకు ధరిస్తున్నారనే విషయాన్ని గురించి చెప్తూ, క్రిందిస్థాయి, పైస్థాయిలను గురించి వివరించవచ్చు. మనుషులను మనుషులుగా గౌరవించడాన్ని అలవాటు చేయండి. ఒకరిని చూసి భయంతో ప్రక్కకు తొలగిపోతున్నప్పుడు, ఇంకొకరిని అలక్ష్యంగా చూస్తూ ప్రక్కకు తొలగిపోతున్నప్పుడు, అక్కడ ప్రేమాభిమానాలకు అవకాశం లేదనే విషయాన్ని అవగతం చేయండి. పిల్లలే కదా అనుకుంటూ వాళ్ళను అలక్ష్యం చేయకుండా, గౌరవప్రదంగా చూస్తున్నప్పుడు, వాళ్ళు ఈ విషయాలను చాలా సులభంగా నేర్చుకుంటారు.

- **అవకాశాలను రూపొందించండి :** తండ్రి, పాఠశాలలో చదువుకుంటున్న కుమారుడు బస్సులో పయనించసాగారు. మార్గమధ్యంలో ఓ పెద్దాయన బస్సెక్కి, కూర్చునేందుకు చోటలేక నిలబడేవున్నాడు. వెంటనే ఆ తండ్రి లేచి నిలబడి, ''పెద్దాయనా...ఇక్కడ కూర్చోండి''అంటూ చోటివ్వలేదు. అతను క్రీగంటితో కుమారునివైపు చూశాడు.





ఆ పెద్దాయను ఇబ్బందిని చూసిన కుమారుడు పైకి లేచి నిలబడి, ''తాతా! ఇక్కడ కూర్చోండి'' అంటూ చోటిచ్చాడు. ఇక్కడ తన కుమారుడు ఉన్నత భావనలతో ఎదిగేందుకైన ఆ తండ్రి కల్పించాడు. ఆవిధంగా ఆ బాలుడు సద్భావనతో చోటిస్తున్నప్పుడు, అతని మనస్సులో ఉన్నత మైన భావనలు బలపడుతుంటాయి. తన జీవితపర్యంతం ఎదుటివారితో ఉన్నతమైన విధంగానే ప్రవర్తించడం జరుగుతుంటుంది. ఈవిధంగా పిల్లలకు తగిన అవకాశాలను కల్పిస్తుండాలి.

● **ఇతరులను గురించి ఆలోచించనీయండి :** మనుషులలో ఏ ఒక్కరూ 'ఇతరులను కష్టపెట్టాలి' అంటూ పథక రచన చేయడం లేదు. అయితే వేగాతివేగంగా పరుగులు పెడుతోన్న నేటి జీవనవిధానం ఇతరులను కష్టపెట్టేవిధంగానే మారిపోయింది. ఒక ట్రాఫిక్ సిగ్నల్ ముందు ఒక తల్లి, కూతురు చాలాసేపు స్కూటర్‌పై కూర్చుని వేచియున్నారు. నాట్యశిక్షణ తరగతికి సమయం మించిపోతోంది. పచ్చదీపం వెలిగిన తరువాత కూడ ఆ తల్లి స్కూటర్‌ను మెల్లగానే నడుపుకుంటూ వెళ్తోంది. ''మమ్మీ, క్లాస్ టైం అయిపోతోంది. స్పీడ్‌గా వెళ్ళండి'' అంటూ కూతురు గొడవ చేసింది. అందుకు ఆ తల్లి, ''మన అవసరానికి వేగంగా వెళ్తూ, ఎదుటివారి భద్రతతో ఆటలాడకూడదమ్మా'' అని చెప్పింది. మన మంచికోసం దేనిని చేసినప్పటికీ, అందులో ఇతరుల క్షేమాన్ని గురించి కూడ ఆలోచించాలనే అనుభవాలను పిల్లలకు అవగతం చేయండి.

● **అనుభవాలను కీర్తించండి :** ఉన్నతమైన జీవనశైలి గురించి పిల్లలు ఎక్కువ అనుభవాలను పొందుతుంటారు. అవి ఎంతటి చిన్న అనుభవాలైనప్పటికీ కీర్తించండి. చెవియొగ్గి వినండి. ఇది వాళ్ళను ఉత్సాహపరుస్తుంటుంది. ''డాడీ...ఈరోజు నేను స్పీడ్‌గా స్కూల్‌కు వెళ్తున్నానా...స్కూల్ గేట్ మూసేయబోతున్నారా! అప్పుడు ఒక అక్క టిఫిన్ బాక్సులోనుంచి వాటర్ బాటిల్ కిందపడిపోయింది. ఆ అక్క దానిని చూడలేదు. నేను ఆ బాటిల్‌ను తీసుకుని, పరుగెత్తుకుంటూ వెళ్ళి, ఆ అక్కకు బాటిల్ ఇచ్చి తిరిగి వచ్చేలోపు స్కూల్ గేటును మూసేశారు'' అంటూ చిన్నారి చెప్పినప్పుడు, ఎవరికో సాయపడిన ఆ లక్షణాన్ని పొగడండి. దానికి బదులుగా, ''ఏది కిందపడితే నీకేంటి? ఇప్పుడు చూడు, నీకు లేట్ అటెండెన్స్ వేశారు. నీ పనిని నువ్వు చూడు'' అని తిట్టినట్లయితే, పిల్లలు ఉన్నతమైన భావనల నుంచి దూరంగా జరిగి, స్వార్థచింతన పెంచుకోవడం జరుగుతుంటుంది.

● **దయాగుణాన్ని అలవాటు చేయండి :** అంతగా పరిచయం లేనివారిని చూసినప్పుడు చిరునవ్వులను చిందించడాన్ని అలవాటు చేయండి. కృతజ్ఞతలను చెప్పడాన్ని అలవాటు చేయండి. తప్పు చేసినప్పుడు మన్నించమని అడగటాన్ని నేర్పించండి. దయాగుణాన్ని అలవాటు చేయండి. 'ఇటువంటి దయార్ద్ర హృదయాన్ని కలిగివుంటే, ఈ సమాజం మనలను గొప్పగా చూస్తుంటుంది' అనే విషయాన్ని పిల్లలకు అర్థమయ్యేవిధంగా చెప్పండి. ●

## ఉన్నత సూక్తులు

- సంతోషకరమైన జీవితమనేది అడ్డంకులు లేని జీవితం కాదు, అడ్డంకులను దాటుకుని పురోగమించేదే జీవితం.
- మీ లోపాలను మీరే తెలుసుకోవడమనేదే పురోగతికి తగిన గుర్తింపు.
- ఇన్నిరోజులు మనం ఎంతటి అమాయకత్వంతో ఉన్నామనే విషయాన్ని కొలత వేసి చూపించే పరికరమే జ్ఞానం. అదే మనలను అభివృద్ధి పరుస్తుంటుంది.
- మీ సంతోషానికీ, అభివృద్ధికీ మీరు తప్ప వేరెవ్వరూ బాధ్యత వహించేందుకు కుదరదు.
- ప్రస్తుతం మీరు ఉంటున్నది సంతోషంలోనో...విషాదంలోనో...ఈ పరిస్థితులు ఎప్పుడైనా మారిపోతాయనే విషయాన్ని గ్రహించండి.
- జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకున్న ఏ ఒక్కరూ కుర్చీలో సాగిలబడి విశ్రాంతి తీసుకోవడం లేదు. ఏదైనా పనిని చేస్తూనే విశ్రాంతి తీసుకుంటున్నారు.
- మీ జీవితంలో అత్యుత్తమమైన ఎదుగుదల ఇకమీదట జరుగబోతోందని తలుచుకుంటూ ఉండండి.

# గొప్పదైన జీవితానికి ఉన్నతమైన మార్గాలు!

- ఆరోగ్యాన్ని అందించని ఆహార పదార్థాలు, ఎంత రుచిగా ఉన్నప్పటికీ తినొద్దు.
- 'నాకు తెలియదు'అనే నిజాన్ని ఒప్పుకునేందుకు, క్లిష్టపరిస్థితులలో క్షమించమని అడగటానికి వెనుకాడవద్దు.
- మీ సమయానికి, ఎదుటివారి సమయానికి తగిన గౌరవమర్యాదలను అందించండి.
- జీవితంలో అభివృద్ధి చెందాలనుకుంటే, ఎవరితోనో తగాదాలు పడుతూ, సమయాన్ని వృథా చేయవద్దు.
- కొత్తగా దేనినైనా చేయండి. ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్ళండి. జీవితానికి ఉపయోగపడే అనుభవాలు దొరకవచ్చు.
- మంచి విషయాల్ని చూసినప్పుడు, మనసారా పొగడండి.
- తప్పులను మరీ ఎత్తి చూపిస్తుండటం, ఒప్పులను మరింతగా పొగడుతుండటం చేయవద్దు. రెండింటినీ అదుపులో పెట్టుకోవాలి.
- 'కృతజ్ఞతలు', 'దయచేసి' వంటి పదాలను అవసరమైన చోట మరచిపోకుండా ఉపయోగించండి.
- మన భావనల ప్రతిఫలమే జీవితం. కాబట్టి ఉన్నతమైన భావనలనే ఆలోచించండి.
- మీ ప్రతిభను మాటలతో వివరించవద్దు. చేతలతో చూపించండి.
- ఎదుటివారు మిమ్మల్ని ఏవిధంగా చూడాలనుకుంటున్నారో, అలాగే ఎదుటివారితో మీరు ప్రవర్తించండి.



- చిరునవ్వులను చిందిస్తూ, సహజసిద్ధంగా ఉండేందుకు ప్రయత్నించండి.
- ఇతరులను గురించి మంచి విషయాలనే మాట్లాడండి. పుకార్లు, అబద్ధపు ప్రచారాన్ని మీ నెత్తికి ఎక్కించుకోవద్దు.
- మీ యొక్క పరిధిలో సంతృప్తికరమైన జీవితాన్ని జీవించేందుకు ప్రయత్నించండి.
- ఎట్టి పరిస్థితులలో ఇతరులను మోసగించవద్దు. మీపై పెట్టుకున్న వారి నమ్మకాన్ని వారి బలహీనతగా భావించవద్దు.
- ప్రాతఃకాలాన్నే నిద్రలేవండి. ఒక్కొక్క రోజు ప్రణాళికను ముందస్తుగానే సిద్ధం చేసుకోండి.
- అప్పులను తగ్గించుకోండి. అనవసర ఖర్చులను వదిలేయండి. వస్తువులను కొనేటప్పుడు నాణ్యత గురించి పట్టించుకోండి.
- సంపాయించే మార్గం అత్యంత ముఖ్యమైనది. ఈ విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గొద్దు.
- వయస్సు పెరిగేకొలదీ, శారీరక, నడక వ్యాయామాలను పెంచుకుంటూ పోవాలి.
- మీ ఆకృతి పట్ల శ్రద్ధ వహించండి. కొత్తగా పరిచయం అవుతుండే వారు, మీ రూపాన్ని చూసే అంచనా వేస్తుంటారు.
- కొత్త విషయాలను శ్రద్ధగా గమనించండి. నేర్చుకునే అవకాశాలు తక్కువగానే లభిస్తూ ఉంటాయి.
- కొత్త స్నేహితులను వెదికి పట్టుకోండి. అందుకని పాత స్నేహితులను మరచిపోవద్దు.
- ఎవరైనా మిమ్మల్ని తిరస్కరిస్తే బాధపడవద్దు. ప్రజలలో పలువురు విలువైన వ్యక్తులను గురించి అంత తేలిగ్గా తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు.
- తప్పులను చేసినప్పుడు మనః స్ఫూర్తిగా ఒప్పుకోండి. దానివలన మీ గౌరవ మర్యాదలకు లోటు ఉండదు.
- ఆత్మీయులు మీతో చెప్పిన రహస్యాలను, రహస్యంగానే ఉంచండి.
- ఒకే సమయంలో ఎక్కువ పనులను చేసేందుకు ఒప్పుకోవద్దు. ఆవిధంగా ఎవ్వరూ చేయలేరు.
- వాదనలు పలువురికి అలవాటు. సంభాషణ కొంత మందికే అలవాటు. చక్కగా సంభాషించండి.
- పెద్ద యుద్ధంలో విజయాన్ని అందుకునేందుకు, చిన్న చిన్న పోట్లాటలలో ఓడిపోవడం ఏమంత తప్పు కాదు.
- మీలో లేని ప్రతిభ, ఉన్నట్లుగా నమ్మడం లేక నమ్మించేందుకు ప్రయత్నించవద్దు.
- కోపావేశాలతో రగిలిపోతున్నప్పుడు, ఎలాంటి నిర్ణయాలను తీసుకోవద్దు.
- ఎదుటివారి తప్పులను మన్నించండి.వాటిని మాత్రం మరచి పోవద్దు.
- మీ వ్యక్తిగత అభిప్రాయాలను, అలవాట్లను ఇతరుల నెత్తిపై రుద్దేందుకు ప్రయత్నించవద్దు.
- ఎదుటివారిని మాట్లాడనీయండి. వారిపట్ల మీకున్న శ్రద్ధను, సదరు వ్యక్తులకు అవగతం చేయండి.
- మీ జీవిత రహస్యాలు, సాధ్యమైనంతవరకు తక్కువగానే ఉండనీయండి.



'ఈ యన డాక్టర్', 'ఈయన ఇంజనీర్', 'ఆయన పారిశ్రామికవేత్త', 'ఆయన న్యాయవాది', 'ఈయన ఉపాధ్యాయుడు.' ఈవిధముగానే మనుషులు గుర్తించబడుతున్నారు. ఒకరికి ఒక గుర్తింపును దాటి వేరొక గుర్తింపును గురించి మనం ఆలోచించడం లేదు. డాక్టర్‌గా, ఇంజనీర్‌గా జీవితంలో విజయాలను సాధించిన పలువురు, ఆ తదనంతరం సివిల్ సర్వీస్ పరీక్షలలో ఉత్తీర్ణులై, జిల్లా కలెక్టర్లుగా ఎదిగినవారు ఉన్నారు. తమ ఉద్యోగాలను వదిలేసి పలువురు కళాకారులుగా రూపాంతరం చెందారు. ఇలా ఎందుకు జరుగుతోందని ఎప్పుడైనా ఆలోచించి చూశారా?

'మనిషి చేయగల రంగాలు'అంటూ సుమారు 22 వేల రంగాలను అమెరికాలో ఓ పట్టికను తయారుచేశారు. ఒక వ్యక్తి, ఆ పట్టికలో కనీసం 100 రంగాలను గురించైనా ప్రాథమిక సమాచారాన్ని తెలుసుకుని వుంటాడని చెబుతున్నారు. ఒక్కొక్క వ్యక్తి ఎన్నోవిధాలైన ప్రతిభాపాటవాల సంకలనం. వివిధ రకాలైన రంగాలకు సంబంధించిన సమాచార బొక్కసం.

అయితే మనలో పలువురము ఒకే గుర్తింపుతో మనలను మనం బంధించుకుంటున్నాము.

మీ చిన్నారి ఆసక్తిగా పేపర్లో ఏవో గీతలను గీస్తోంది. ప్రారంభములో ఆ గీతలను ఇష్టపడి చూస్తుంటారు. అయితే చిన్నారి దానిలోనే మునిగిపోతే, ఆందోళన చెందుతుంటారు. ముఖాన్ని చిట్లించి, ''గీసించి చాలు, పరీక్షలొస్తున్నాయి. చదువు...'' అంటూ అరుస్తుంటారు.

చదువును దాటి, క్రీడలు, సంగీతం అంటూ పిల్లల దృష్టి ఎటువైపు అయినా మళ్ళితే చాలు, పలువురు తల్లిదండ్రులను భయం వణికిస్తుంటుంది. 'ఇకపై చదువును అటకపైకి ఎక్కిస్తారేమో?'అనే ఆందోళన కలుగుతుంటుంది. మంచి మార్కులను పొంది, దాని ద్వారా అందుకుంటుండే ఉన్నత చదువుల అవకాశాలే పిల్లల భవిష్యత్తుకు మంచిదని నమ్ముతుంటారు. ఆ చిన్నారి ఒక గొప్ప చిత్రకారునిగా మారే అవకాశం ఉన్నదనే విషయాన్ని నమ్మేందుకు సిద్ధముగా లేరు. లేక 'తను చక్కగా చదువుకుంటూనే చిత్రాలను చిత్రించగలడు'అనే విషయాన్ని నమ్మేందుకు సిద్ధపడటం లేదు.

ఒక శుభకార్యానికి వెళ్తున్నారు. ఎన్నోరోజులుగా కలుసుకోని బంధువు ఒకరు అక్కడున్నారు. ఆయనను ఇంకొక బంధువుకు మీరు పరిచయం చేస్తున్నారు. ''ఇతను సురేష్. ఐ.టి. సంస్థలో పని చేస్తున్నాడు''అంటూ రెండు వాక్యాలలో పరిచయాన్ని ముగించి వేరు విషయాలను గురించి మాట్లాడుతుంటారు. అంతకు మించి మాట్లాడటం జరుగదు.

ఇంతకీ ఆ సురేష్‌కు ఇంకెన్నో గుర్తింపులు ఉన్నాయి. తనకు సేంద్రియ వ్యవసాయమంటే ఇష్టం. సొంతూరులో కాయగూరలను పండిస్తున్నాడు. సెలవురోజులలో పర్వతారోహణం చేయడము అతనికి ఎంతో ఇష్టం. ఈవిధంగా అతనికి సంబంధించిన ఎన్నో విషయాలు మీకు తెలిసినప్పటికీ, వాటన్నింటినీ గురించి మీకు చెప్పాలనిపించలేదు. ఎందుకంటే, మీ మనస్సులో మొదటగా ముద్రితమైన విషయం, 'ఆయన ఐ.టి.సంస్థలో పని చేస్తున్నాడు'అనేదే. అదే అతని యొక్క గుర్తింపుగా మీ మనస్సులో ముద్రితమైపోయింది.

మీ గురించిన స్వపరిచయం కూడ ఒకటి రెండు వాక్యాలలో ముగిసిపోయే విషయంగా ఉంటోంది. ఎందుకో తెలుసా? పలువురికి సంబంధించినంతవరకు 'మన పిల్లలు, మన బంధువులు, మనం అంటూ అందరం ఏదో ఒక విషయం కోసం జీవిస్తున్నాము'అనే భావన మనస్సులో బలంగా ముద్రితమైపోయింది. పిల్లలను చదివించాలని అనుకుంటే, నాలుగైదు



కళాశాలలు...నాలుగైదు అవకాశాలను మించి వేరే ఏ విషయం మనస్సులో తలెత్తడం లేదు. ఉద్యోగం అని చూసినప్పటికీ, కొన్ని సంస్థలు తప్ప వేరే విషయాలు మన స్సులో తలెత్తడం లేదు.

అయితే, మీ అంతరాత్మకు మీ యొక్క ప్రతిభాపాట వాలను గురించి చక్కగా తెలుసు. 'నువ్వు దీనిని చేయ లేవు. నీ ప్రతిభ అందులో ఉన్నది'అంటూ మాటిమాటికీ గుర్తు చేస్తుంటుంది. అందుకే రోజూ చేసే పనులలో అసం తృప్తి, మానసిక వేదన, దేనినో కోల్పోయామనే బాధలు ఎదురవుతుంటాయి.

'మీవల్ల కుదురుతుంది' అనే దానికి, 'మీరేం చేస్తు న్నారు?'అనే దానికి మధ్య పెద్ద గ్యాప్ ఉంది. ఆ గ్యాప్‌ను నింపేందుకు మీకు ఇష్టమైన రంగములో వేగాతివేగంగా, బుద్ధికుశలతతో కార్యాచరణ చేయాలి. అదే మిమ్మల్ని సాధ కునిగా మార్చేస్తుంటుంది. అయితే పలువురు ఈ గ్యాప్‌ను అవగతం చేసుకోవడం లేదు. అసంతృప్తి, విసుగులే తమలో ప్రేరణను కలిగిస్తుంటాయనే విషయం తెలియకుండా, పలువిధాలైన పద్ధతులలో వెదుకులాడుతుంటారు.

నీరు ఏ స్థాయిలో ఉంటుందో, ఆ స్థాయికి తగినట్లుగా తామర కాడ పెరిగి, దానిపైన తామరపువ్వు పుష్పిస్తుంటుంది. అదేవిధంగా మనుషుల మనస్సులలోనున్న భావనలను అనుసరించే వారి యొక్క ఉన్నతి ఏర్పడుతుంటుంది. మీ అంతరాత్మలో మీ గురించి ఉన్న నమ్మకం, మీ ప్రతిభాపాటవాలను గ్రహించినప్పుడే మీరు ఉన్నత శిఖరాన్ని అందు కునేందుకు కుదురుతుంది.

ఈ సందర్భంగా మనం బలిచక్రవర్తిని గుర్తుకు తెచ్చుకోవాలి. వామన అవతారంతో వచ్చిన విష్ణువు మూడు అడుగుల నేలను అడిగాడు. అందుకు బలిచక్రవర్తి ఒప్పుకున్నాడు. వామనుడు విశ్వరూపాన్ని ధరిం చాడు. మూడు అడుగులతో ఈ విశ్వాన్ని కొలిచాడు. జీవితం అనేది బలిచక్రవర్తి వంటిది. మనం దాని దగ్గర మూడు అడుగులు అడిగితే, 'సరే'అని చెబుతుంది. దానికిముందు మనం విశ్వరూపాన్ని ధరించాలి.

అయితే, మనం ఏం చేస్తున్నాము? వామనరూపంలో వచ్చి ఆ ఆకృతి లోనే ఉంటూ, మన మనస్సును చాలా తక్కువగా కొలతలు వేస్తూ, వామనులుగానే వెనక్కి మళ్ళుతున్నాము. మనుషులను వారి యొక్క విద్య, వారి యొక్క పని అంటూ భౌతిక గుర్తింపులను దాటి, అర్థం చేసు కోవాలి. మనలను, మన భౌతిక గుర్తింపులను దాటుకుని అర్థమయ్యే విధంగా చెప్పాలి.

జీవితం మనం అడిగేదానిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. విశ్వ రూపాన్ని ధరించి మీ యొక్క ఉన్నతిని అవగతం చేసుకోండి. ●

# మీ యొక్క ఉన్నతిని ఎప్పుడు గ్రహిస్తారు?



# ఉన్నతిని అందుకునే ఉత్తమ మార్గం!




దారి ఎంత కఠినంగా ఉన్నప్పటికీ, పయనాన్ని నిలిపివేయ కుండా ముందుకు సాగుతుండే మనుషులే లక్ష్యాలను అందుకుంటున్నారు; జీవితంలో పురోగతిని సాధిస్తున్నారు. ఎట్టి పరిస్థితులలో ప్రయత్నాన్ని నిలిపేయరాదు. అనుకున్న లక్ష్యాన్ని అందుకునేంతవరకు ముందుకు సాగుతూనేవుండాలి. మార్గమధ్యంలో ఎవరైనా మిమ్మల్ని చూస్తూ హేళన చేయవచ్చు. మీ లక్ష్యాన్ని సందేహాస్పదంగా చూడవచ్చు. మీ ప్రయత్నాన్ని విలువలేనిదిగా భావిస్తూ బహిష్కరించవచ్చు. 'ఇది మీరు సాధించలేరు' అంటూ మీ ప్రతిభా పాటవాలను సందేహపడవచ్చు.

అత్యంత ఉత్సాహంతో మొదలైన ఒక పయనంలో కష్టాలు, వేదనలు మాత్రమే మిగిలిపోతుండవచ్చు. దారిపొడవునా పలు అడ్డంకులను ఎదుర్కోవచ్చు. ఉత్సాహపరిచేందుకు, పొగడ్తలతో భుజంపైతట్టి నమ్మకాన్ని పెంచేందుకు ఏ ఒక్కరూ ఉండకపోవచ్చు. వీటిలో ఏ ఒక్కటీ మిమ్మల్ని నిరాశావాదంలోకి నెట్టివేయకుండా చూసుకోవాలి.

జాన్ స్టీఫెన్ అగ్వారీ ఆవిధంగానే ఉన్నాడు. 1968 వ సంవత్సరములో మెక్సికో నగరంలో జరుపబడిన ఒలెంపిక్ పోటీలలో మారథాన్ పరుగుపందెంలో అతను పాల్గొన్నాడు. ఆ పందెం మొదలైనప్పుడు, అతని గురించి ఎవ్వరికీ తెలియదు. కానీ, పోటీ ముగిసినప్పుడు, అతను ప్రపంచప్రఖ్యాతిని పొందాడు. ఇంతకీ అతను ఆ పోటీలో ఎటువంటి పతకాన్ని అందుకోలేదు. మరైతే, ఏ విషయమై అతను పేరు ప్రఖ్యాతులను పొందాడు?

ఒలెంపిక్ పోటీలు చివరిరోజునే మారథాన్ పరుగుపందెం జరుగుతుంటుంది. ఆరోజున ఆవిధంగానే పందెం నిర్వహించబడి, ఇథియోపియా దేశానికి చెందిన మామో వోల్డే అనే వీరుడు 2 గంటల 20 నిముషాలలో పరుగును ముగించి, బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. వెండి మరియు కంచు పతకాలను గెలుచుకున్నవారిని కూడ పతకాలతో గౌరవించడం జరిగింది. సూర్యాస్తమయంతో మెల్లగా చీకటి పడుతుండటంతో ప్రేక్షకులు ఇళ్ళకు బయలుదేరసాగారు.

సరిగ్గా ఆ సమయంలో క్రీడామైదానంలో అకస్మాత్తుగా 'అందరూ కాసేపు కుర్చీలలో కూర్చోండి' అంటూ ఒక ప్రకటన వినిపించింది. 'ఇంకా ఏదైనా బహుమతి ప్రదానోత్సవం జరుగుబోతోందా? లేక ఏవైనా నాట్యప్రదర్శనలు ఉన్నాయా?' అనుకుంటూ ప్రేక్షకులు ఆలోచించారు. అప్పుడు దూరంగా మారథాన్‌లో పాల్గొన్న క్రీడాకారులు పరుగులు పెట్టిన మార్గంలో పోలీసు వాహనం సైరన్ శబ్దం వినిపించింది. అప్పుడు ప్రకటనలో 'మారథాన్ పోటీలో చివరగా ఓ వీరుడు పరుగెత్తుకుంటూ వస్తున్నాడు. ఆయన ఇంకాసేపట్లో మైదానంలోకి వస్తాడు. ఆయనను కరతాళధ్వనులతో ఆహ్వానించుదాం' అని వివరించడం జరిగింది.

అక్కడున్న వారందరిలో సందిగ్ధత. పోటీ ఒక గంటముందుగానే ముగిసింది. ఫలితాలను ప్రకటించి, విజేతలకు పతకాలను కూడ అందించడం జరిగింది. ఇప్పుడు ఒకతను పరుగులు పెట్టుకుంటూ రావడం వెనుక అర్థం ఏమిటి? అయితే కొన్ని నిముషాలలో మైదానం





లోకి ప్రవేశించిన జాన్ స్టీఫెన్ అగ్వారీని చూసి సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. ఆయన శరీరమంతా అక్కడక్కడ రక్తపు గాయాలు, కుడి కాలుకి రెండుచోట్ల కట్టులు కట్టడం జరిగింది. కదిలించలేకపోతోన్న ఆ కాలును ఎలాగోలా కదిలిస్తూ మెల్లగా పరుగులు పెట్టసాగాడు. ఒక్కొక్క అడుగును వేస్తున్నప్పుడు భయంకరమైన నొప్పి. ఆ నొప్పులు కలిగించే బాధ ఆయన వదనములో ప్రతిఫలించసాగింది. అటువంటి స్థితిలో ఒకరు లేచి నిలబడటమనేదే చాలా కష్టమైన విషయం. ఈయన ఎలా పరుగులు పెట్టగలుగుతున్నాడు? ప్రేక్షకులందరూ విభ్రమతో లేచి నిలబడ్డారు.

టాంజానియా దేశంలో పుట్టిన అగ్వారీ, మెక్సికో దేశంలోని కొండ ప్రాంతాలలో పరుగులు పెట్టిన అనుభవంలేని వ్యక్తి. అందువలన 11 మైళ్ళ దూరం పరుగులు పెట్టగానే, ఆయన కాళ్ళ కండరాలు బిగుసుకుపోయాయి. అప్పుడు నొప్పులతో పరుగుపందెం మార్గంలో ఓ ప్రక్కన పడిపోయాడు. ఆ మార్గంలోని కాంక్రీట్‌కు తల గుద్దుకుని గాయం ఏర్పడింది. కుడికాలుకు విపరీతమైన దెబ్బ. మోకాలి దగ్గర నరం తెగిపోయింది. భుజాల దగ్గర ఎముక విరిగిపోయింది. అంతటి గాయాలు ఏర్పడినప్పటికీ, అతను పోటీ నుంచి వైదొలగలేదు. 'పతకాన్ని సాధించడం కుదరదనే విషయం అర్థమయ్యింది. అయినప్పటికీ, నేను చివరిదాకా పరుగెత్తుతాను'అని నిర్ణయించుకుని, ప్రథమ చికిత్స అనంతరం పరుగులు పెట్టాడు. అతని ధైర్యాన్ని చూసిన వైద్యులు ఆశ్చర్యంతో నోరెళ్ళబెట్టారు.

మానసికస్థైర్యముతో పరుగులు పెట్టుకుంటూ వచ్చిన అతనిని చూసి, ప్రేక్షకులు విభ్రాంతికి లోనయ్యారు. అప్పటివరకు మౌనంగా ఉన్న ప్రేక్షకులు, కరతాళధ్వనులతో అతనిని ఉత్సాహపరిచారు. చివరిదాకా అతను పరుగులు పెట్టినప్పుడు ప్రేక్షకులు సంతోషంతో గంతులు వేశారు. పతకాలను జయించినవారికి కూడ అంతటి ఆదరణ లభించలేదు. మారథాన్ పరుగులను ముగించగానే అతను సంతోషంతో కిందపడి పొర్లాడేడు. అప్పటికే సిద్ధంగానున్న అంబులెన్స్‌లో అతడిని ఆసుపత్రికి చేరవేయడం జరిగింది. వెనువెంటనే తగిన చికిత్సను చేసి, అతని ప్రాణాలను కాపాడటం జరిగింది.

''అంతంటి కష్టమైన స్థితిలో కూడ ఎందుకు పరుగులు పెట్టారు?'' అని అడిగిన ప్రశ్నకు, అతను చెప్పిన జవాబు, ''ఐదువేల మైళ్ళ దూరం నుంచి ఇక్కడకు వచ్చి, పందెంలో పాల్గొనకుండా నేను తిరిగి వెళ్ళలేను. ఈ పందెంలో పాల్గొనేందుకే నన్ను, మా దేశం నుంచి ఇక్కడకు పంపించారు''

**ఇటువంటి సవాళ్ళనే మనం ప్రతిరోజూ ఎదుర్కొంటున్నాం. అన్నింటినీ దాటి మన పయన లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా మనం ఉన్నతమైన వ్యక్తిగా మారిపోతుంటాము. అందుకు మనం ఏం చేయాలి?**

❖ మనం ఏ రంగంలో ఉన్నప్పటికీ, దానికి సంబంధించిన అన్ని విషయాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి. కొత్త కొత్త విషయాలను వెదుకుతూ, నేర్చుకునేందుకు ప్రయత్నించాలి.

❖ నేర్చుకుంటున్నవాటన్నింటినీ క్రియాత్మకంగా చేసి చూడాలి. లేకపోతే మీరు నేర్చుకున్నదానికి అర్థమే ఉండదు.

❖ కొత్త ప్రదేశాలకు పయనించడం, కొత్త కొత్త వాతావరణ పరిస్థితులకు అలవాటుపడటం అంటూ అన్నివిధాలైన పరిస్థితులకు మనలను మనం సిద్ధపరుచుకోవాలి.

❖ బరువులను ఎత్తుతుండే వీరుడు, తన శిక్షణలో అభివృద్ధిని పొందేందుకు ఒక్కొక్క స్థాయిలో తను మోస్తోన్న బరువును కొంచెం కొంచెంగా పెంచుకుంటూనే పోతుంటాడు. ఆవిధంగా మన లక్ష్యం గురించి స్పష్టతను కలిగివుండి, దానికి సంబంధించిన విషయాలను పెంచుకుంటూనే పోవాలి.

❖ ఆర్థిక స్వతంత్రం లేకుండా ఒకరు మిగతా విషయాలను గురించి ఆలోచించేందుకు కూడ కుదరదు. కుటుంబానికి తగిన ఆర్థిక వనరులను సిద్ధం చేసుకోవాలి.

❖ ఏమాత్రం భయపడకుండా సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకోవాలి. రిస్క్ తీసుకునేందుకు వెనుకాడరాదు.

❖ ఎదుటివారు చేస్తున్న అదేపనిని, అదేవిధంగా చేయడం వలన ఎటువంటి అభివృద్ధిని పొందేందుకు కుదరదు. వారికంటే ఉత్తమంగా ఆ యా పనులను ముగించాలి. ●

# ట్విట్టర్ ఉన్నతి!

**@ArchanaArchuu**
'మంచిదే జరుగుతుంది'అనే నమ్మకానికి, 'జరిగినదంతా మంచికే'అనే స్పష్టతకు మధ్య ఒక అత్యున్నతమైన జీవిత పాఠాన్ని మనము నేర్చుకుంటున్నాము.

**@Sivananthan57**
మనం ఎంతటి ఉన్నత పదవికి చేరుకున్నప్పటికీ, పలుమార్లు మనం వెనక్కి తిరిగి చూసేట్లుగా చేస్తుంటుంది...పాఠశాల ప్రాయం. ఆ ప్రాయం నిజాలనే గుర్తు చేస్తుంటుంది.

**@k91Q8Y6uOPEKOYm**


నిరాశలో ముగుస్తున్నప్పటికీ ఫర్వా లేదు. అయితే ఎప్పుడూ మీ యొక్క లక్ష్యాలు ఉన్నతంగానే ఉండాలి.

**@Sevvanth**
ప్రత్యేకత అనేది రంగులో కాదు, నిదానమైన నిర్ణయంలో ఉంది. ప్రత్యేకత అనేది ఎత్తులో కాదు, ఉన్నతమైన గుణంలో ఉంది. ప్రత్యేకత అనేది పిడివాదంలో లేదు, మన జీవితం పట్ల ఉన్న శ్రద్ధాభక్తులలో ఉంది.

**@Ramesh46025635**

ఈ ప్రపంచంలో అత్యంత 'ఎత్తైన' చోటు, నాన్న భుజాలే! నాన్న భుజాలపై కూర్చునే ఈ ప్రపంచాన్ని చూస్తూ ఆనందిస్తుండటం జరిగేది.

**@Thavaivi**
కృషి మనిషిని మోసం చేయదు. మనిషే కృషిని మోసం చేస్తున్నాడు.

**@arun_pangali**

కన్నీళ్ళను చిందించేవిధంగా కూడ నటించవచ్చు.కానీ,చెమటచిందించే విధంగా నటించేందుకు కుదరదు. నిరంతర కృషే ఉన్నతి!

**@MJ_twets**
తప్పు చేసిన వ్యక్తి కంటే, అవకాశం ఉన్నప్పటికీ తప్పు చేయని వ్యక్తే ఉన్నతమైన వ్యక్తి!

**@Sindhan**

ఉన్నతి అనేది ఇతరుల ఆశీర్వాదాల వలన లభించేది కాదు. అది, ఒకరి యొక్క నిరంతర ప్రయత్నంతో, కార్యాచరణతో మాత్రమే అందుకునేందుకు కుదురుతుంది.

**@Viswarajantweet**
ఉన్నతి అనేది ఉద్యోగానికి సంబంధించినది.

**@Kannan_Writes**
వ్యక్తిగత ఉన్నతి అనేది పేరుప్రఖ్యాతులను పొందడంలో లేదు. తన చుట్టూవున్నవారి ప్రేమాభిమానాలను పొందడంలోనే ఉంది.

**@Thara_Local**

ధన సంపదను చూస్తూ ఏ ఒక్కరినీ ఉన్నతంగా భావించవద్దు. ఉన్నతి ధనసంపదలో లేదు. గుణసంపదలోనే ఉంది.

**@saaralram**
ఎంతటి ఉన్నతస్థాయిలో ఉన్నప్పటికీ, అణకువతోనే ఉండండి.


**@Nagappan sathish**
జీవితంలో ఉన్నతి అనేది, నాలుక అంచునే ఉంది!

**@mugamoodi**

మన విరోధి మంచానికి అతుక్కుపోయినప్పుడు యోగక్షేమాలను అడగడం, విరోధి ఇంటికి వచ్చినప్పుడు సపర్యలు చేయడమనేది ఉన్నతమైన చర్యలు. అవి మనకు ఉన్నతిని అందిస్తాయి.

**@JSK_gobi**
జీవితంలో పైకెదిగేంతవరకు చెవులను మూసుకో. పైకెదిగిన పిదప నోరు మూసుకో!

**@Sowmya16**
ఉన్నతస్థానంలో ఉన్నప్పుడు, ఏమాత్రం అడగకపోయినా దొరికేవన్నీ, కొంచెం కిందికి దిగితే, అడిగినప్పటికీ లభించవు.

**@safanhussain**

ప్రపంచంలో అత్యంత ఖరీదైనది నమ్మకం. దానిని పొందేందుకు పలు సంవత్సరాలు పట్టవచ్చు. అయితే, దానిని కోల్పోయేందుకు కొన్ని నిముషాలు చాలు! నమ్మకమే మనలను ఉన్నతస్థాయికి చేరుస్తుంటుంది.

**@Mofra**
ఒకరి వలన ఉన్నతస్థానాన్ని అందుకున్నారంటే, వారిని గౌరవించడాన్ని పాటించండి. ఆకస్మిక మార్పులు ఎప్పుడైనా ఏర్పడవచ్చు.


Owned, Published by K.R.NAGARAJAN, Published from 10, Sengunthapuram, Mangalam Road, TIRUPUR - 641 604 & Printed by B.ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai-600014. Editor : T.J.GNANAVEL



Inners for Winners
RAMRAJ
BANIANS • BRIEFS • TRUNKS
Keep Your Intact Identity
Shreyas Iyer - Cricketer
SUKRA
Super Fine Banians
ROMEX
Supreme Banians
RISE-UP
Premium Banians
ARCHERY
Gym Vest
COMPACT
Flexible Rib Vest
ACOSTE
BANIANS | BRIEF | TRUNKS

Theata Telepu Monthly - Postal Registration No.TN/TRU/29/2020-2022. Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 01-01-2023. Posted at Tirupur BPC on 5th of every month.




Available at Ramraj Cotton Showrooms and All Leading Textile Shops | shop online @ www.ramrajcotton.in